కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 03, ఆగస్టు 2026 16 పేజీలు


2 లో..

అనుసంధాన రోడ్లు అధ్వానం

ఏళ్లుగా నోచుకోని మరమ్మతులు

నిధుల మంజూరుకు గ్రహణం

రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పట్టించుకోని పాలకులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త


2 లో..

కాళేశ్వరం కూలేశ్వరం కాదు.. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక

కాంగ్రెస్ మంత్రులకు గ్రావిటీపై అవగాహన లేదు బీఆర్ఎస్ నేతల ధ్వజం

రామడుగు, ప్రభాతవార్త

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ మంత్రులు చేస్తున్న విమర్శలు వారి అజ్ఞానానికి నిదర్శనమని మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్‌కుమార్ మండిపడ్డారు. తెలంగాణ సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ఒక అద్భుత ప్రాజెక్టని, ఇది ఖికూళేశ్వరంఖి కాదని.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మంత్రుల వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఖికాళేశ్వరం బాటఖి కార్యక్రమంలో భాగంగా గులాబీ నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించారు.


2 లో..

కేంద్రం నుండి మరిన్ని నిధులు రాబట్టేందుకు యత్నిస్తున్నా

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



కరీంనగర్ అభివృద్ధిపైనే దృష్టి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త

అభివృద్ధిలో కరీంనగర్ కార్పొరేషన్‌ను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టాలన్న విషయంపై ద్రుష్టిని కేంద్రీకరించినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ లోని 24వ డివిజన్ లోని బ్యాంక్ కాలనీలో రూ.50 లక్షల విలువైన యూఐడీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైయిన్ పనులకు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ ఒంటెల సత్య నారాయణరెడ్డితో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. అక్కడి నుండి కిసాన్ నగర్ వెళ్లిన బండి సంజయ్ పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు.

నిండుకుండలా ఎల్లంపల్లి జలాశయం

19.92 టీఎంసీలకు చేరిన నిల్వ

కొనసాగుతున్న వరద ప్రవాహం

గేట్లు ఎత్తకుండానే దిగువకు నీటి విడుదల

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు దాదాపు పూర్తిస్థాయి నీటి నిల్వకు చేరుకుంది. ఆదివారం సాయంత్రం 6 గంటల నాటికి జలాశయంలో 147.91 మీటర్ల


16వ పేజీలో...

మామూళ్ల మత్తులో తూలుతున్న ఎక్సైజ్ శాఖ

39 బ్రాండి షాపులు.. ఆరు బార్ షాపులు..

1600 పై చిలుకు బెల్ట్‌షాపులతో.. 107 గ్రామాలలో.. కొనసాగుతున్న విచ్చలవిడి దందా..

కన్నెత్తిచూడని యంత్రాంగం..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

పూర్వం ఒక ప్రభుత్వ శాఖ ఉద్యోగులను.. బతుకలేని ఉద్యోగులు అనేవారు. ఇప్పుడు మాత్రం ఎక్సైజ్ శాఖ ఉద్యోగులను బతుకుదెరువు నేర్చిన ఉద్యోగులుగా పల్లెప్రజలు బాహాటంగా వేలెత్తి చూపుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసిన కరీంనగర్ జిల్లా పల్లెల్లో ముఖ్యంగా హుజురాబాద్ డివిజన్ పరిధిలోని రెండు మున్సిపాలిటీలు, 107 గ్రామాలలో, 39 ప్రభుత్వ బ్రాండి షాపులు, 6 బార్ షాపులతో, 1600పై చిలుకు బెల్ట్ షాపులతో ఎక్సైజ్ శాఖ అధికారులు సిబ్బంది కనుసన్నల్లో పల్లెల్లో 24/7 రోజుల్లో అమ్మకాలు హోరెత్తుత్తున్నాయి. పల్లెల్లో



కొంతమంది జీవితాలు రెక్కాడితే కానీ, డొక్కాడని గరీబోళ్ల రక్తాన్ని పీల్చి పిప్పి చేసుకుంటూ లక్షల రూపాయల మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు మూడు పువ్వులు.. ఆరు కాయలుగా పట్టణాలలో, పల్లెల్లో అమ్మకాలు జరిపిస్తూ.. సర్కార్ టార్గెట్‌లు నింపుతూ..


2 లో..

కాళేశ్వరం కూలేశ్వరం కాదు... తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక

మొదటి పేజీ తరువాయి..

మాజీ ఎంపీ వినోద్‌కుమార్ మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తదితరులు కోటిలింగాల వద్ద ఎల్లంపల్లి బ్యాక్‌వాటర్‌ను పరిశీలించారు. అనంతరం అక్కడి నుంచి మేడారం నంది పంప్‌హౌజ్, రామడుగు గాయత్రి పంప్‌హౌజ్‌ల వద్ద కాళేశ్వరం జలాల ఎత్తిపోతలను ఆదివారం నాడు పరిశీలించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసలు గ్రావిటీ అంటే ఏమిటో కూడా తెలియని మంత్రులు.. ప్రాజెక్టులపై ఇష్టానుసారంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

మేడిగడ్డ నుంచి గాయత్రి పంప్‌హౌజ్ వరకు గ్రావిటీ లేదంటూ కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి: 140 మీటర్లు

మేడారం నంది పంప్‌హౌజ్: 230 మీటర్లు

రామడుగు గాయత్రి పంప్‌హౌజ్: 331 మీటర్లు

రామడుగు వద్ద గాయత్రి పంప్‌హౌజ్‌లో 115 మీటర్ల ఎత్తుకు నీటిని లిఫ్ట్ చేసి, అక్కడి నుంచి గ్రావిటీ ద్వారా మిడ్‌మానేరులోకి నీరు తరలివెళ్తుందని స్పష్టం చేశారు.

తెలంగాణలో కరువుకు కాంగ్రెస్ పాలనే కారణమని ఆరోపించిన బీఆర్ఎస్ నేతలు.. మోటార్లు నిరంతరం ఆన్ చేసి, ఉత్తర తెలంగాణలోని జలాశయాలన్నింటినీ నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్ గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ రమణ, మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వరరావు, రవీందర్ సింగ్, గంట్ల జితేందర్ రెడ్డి, ఒంటల వెంకటరమణారెడ్డి, గంట్ల వెంకట్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు

మాముళ్ల మత్తులో తూలుతున్న ఎక్సైజ్ శాఖ..





మొదటి పేజీ తరువాయి..

వారి సొంత టార్గెట్‌లను అందినకాడికి దండుకుంటున్న వైనం హుజురాబాద్, జమ్మికుంట ఎక్సైజ్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌ల పరిధితో పాటు హన్మకొండ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కమలాపూర్ మండలంలో బెల్ట్‌షాపులతో పేద, మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడుతున్న వందలాది మంది.. తాగి తాగి మృత్యువాత పడుతున్న ఎన్నికలప్పుడు ఓట్లడిగే నాయకులు కానీ, పాలక పగ్గాలు చేపట్టిన ప్రభుత్వాలు గానీ, పల్లె ప్రజల బాగోగులు పట్టించుకున్న పాపాన పోలేదు అంటే ఇక్కడ అతిశయోక్తి కాదు.

సర్కార్ బ్రాండి షాపుల నుండి యంఆర్‌పి ధరలకు కొనుగోలు చేస్తున్న బెల్ట్‌షాపుల యజమానులు గ్రామాలకు తీసుకెళ్లి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఈ బెల్ట్‌షాపులకు గ్రామాలలో యాళ్ల.. పాళ్ల.. అనే నియమ నిబంధనలు ఏమి ఉండవు. ఇంత విచ్చలవిడిగా జరుగుతూ గ్రామాలలో శాంతి భద్రతలకు అప్పుడప్పుడు విఘాతం కలుగుతున్న సివిల్ పోలీసులు వారి దృష్టికి వచ్చిన చూసి చూడనట్టు వ్యవహరించడం ప్రజల్లో పలు అనుమానాలకు తావిస్తున్నది. జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలతో పాటు వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలో పలుచోట్ల మద్యం వ్యాపారులు సిండికేట్ దందా

నిర్వహిస్తున్నారని ఆరోపణలు వచ్చిన కమలాపూర్ లాంటి ప్రాంతాల్లో ఈరోజు వరకు ఎవరు పట్టించుకోవడం లేదు. విచ్చలవిడి మద్యం అమ్మకాలను అరికట్టవల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం చూస్తే వారికి బెల్ట్‌షాపుల యజమానుల నుండి ఒక్కొక్క గ్రామంలో 20 బెల్ట్ షాపులు ఉన్న చోట ఒకరు ముందుపడి అన్ని షాపుల డబ్బులు వసూలు చేసి ఎక్సైజ్ శాఖ అధికారులకు అందిస్తున్నట్లు ప్రజలు బాహాటంగా చెబుతున్నారు. మరికొన్ని చోట బ్రాండి షాపు యజమానులు వారి నెలవారి టార్గెట్ మించి అధికంగా అమ్మితే ఆ కోటాను బట్టి ఎక్సైజ్, సివిల్, పోలీసులకు నెలవారి మాముళ్లు అందిస్తున్నారని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ప్రతి నెల ఒక బ్రాండి షాపు యజమాన్యం 50వేల రూపాయలు సాదా ఖర్చుల కింద తీస్తూ ప్రతినెల ఒకటోవ తేది నుండి 15వ తేది లోపు రెండు శాఖల అధికారులకు ముట్టచెబుతున్నట్లు బ్రాండి షాపుల్లో పనిచేస్తున్న పలువురు సిబ్బంది డివిజన్‌లో బాహాటంగా చెబుతున్నారు.

హుజురాబాద్ డివిజన్‌లోని కొన్ని మేజర్ గ్రామపంచాయితీలలో అధిక సంఖ్యలో బెల్ట్‌షాపులు అమ్ముతూ ఆ షాపులు ప్రభుత్వమే తమకు ఇచ్చిన జన్మ హక్కు అన్నట్లుగా క్రయవిక్రయాలు జరుపుతున్నారు. మద్యం సీసాలపై ఉన్న యంఆర్‌పి ధరల కంటే బ్రాండి షాపుల యజమాన్యాలు, బెల్ట్‌షాపులకు సీసాకు 10రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నట్లు పలువురు బెల్ట్‌షాపుల యజమనులు ప్రభాతవార్తకు తెలిపారు. గ్రామాలలో తెల్లవారుజామున 3 గంటలు మొదలుకుని అర్ధరాత్రి 12గంటల వరకు మందుబాబులు వారి ఇండ్లలోకి వెళ్లి తలుపులు కొట్టడం జరుగుతున్నది. ఇటీవల హుజురాబాద్ సర్కిల్ పరిధిలోని ఒక గ్రామంలో బెల్ట్‌షాపు యజమాని తాళం వేసి ఊరికి వెళ్లడంతో ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో నిల్వ ఉంచిన మందు బాటిళ్లు, కొంత సొమ్ము ఎత్తుకెళ్లినట్లు ఆ గ్రామంలో తెగేసి చెబుతున్నారు. చెప్పుకుంటే సిగ్గు పోతుందని ఈ సంఘటన పోలీస్ స్టేషన్ వరకు తీసుకెళ్లలేదు.

కల్తీ మద్యంతో అమ్మకాలు..
ప్రజల ఆరోగ్యంతో చెలగాటం..

కొన్ని గ్రామాలలో చీప్ లిక్కర్ మద్యాన్ని తీసుకువచ్చి అర్ధరాత్రి సమయంలో లిక్కర్ సీసాల సీల్ తీసి శుద్దజలాన్ని నింపుతున్నట్లు, మరికొన్ని బ్రాండేడ్ సీసాలలో చీప్ లిక్కర్ నింపి అమ్ముతున్నట్లు మద్యంబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లాభాల కోసం అధికారులకు మాముళ్లు ఇవ్వడం కోసం చేయరాని పనులు చేస్తున్న బెల్ట్‌షాపుల యజమానులు కల్తి మద్యం తాగి పేద ప్రజలు అస్వస్థతకు గురవుతున్న ఆ గ్రామాలలో ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదు. గ్రామాలలో విచ్చలవిడి మద్యం అమ్మకాల వల్ల తాగి తాగి అనారోగ్యం పాలవుతున్న మందు బాబులను ఆ కుటుంబాలు ఆసుపత్రులకు తీసుకెళ్లి అప్పులు చేసి వైద్యం చేయిస్తున్న మరణిస్తున్న వారి సంఖ్యే ఎక్కువ. అందులో ఎక్కువగా 30సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారు ఉండడం దురదృష్టకరం. ఒకప్పుడు పల్లెల్లో పచ్చని పంటపొలాలతో కలకలలాడే గ్రామాలు.. ఇప్పుడు మద్యం మత్తుల్లో యువత, పొలం గట్లపైన, ఓడ్లపొన్న ఖాళీ మద్యం సీసాలు దర్శనం ఇస్తున్నాయి.

కరోనా నుండి.. గంజాయి అమ్మకాలు..

2020 కరోనా సమయంలో మద్యం దుకణాలను ప్రభుత్వం లాక్‌డౌన్ పేరుతో బంద్ పెట్టడంతో మత్తుకు అలవాటు పడ్డ మందుబాబులు, యువతరం గుట్కా, అంబర్, ఖైనీ, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి, ఇప్పటికి ఆ మత్తు నుండి యువత బయట పడడంలేదు. గంజాయిని అరికట్టవల్సిన బాధ్యత, మత్తు పదార్థాలను అరికట్టవల్సిన బాధ్యత ఎక్సైజ్ శాఖ అధికారుల మీద ఉన్న సివిల్ పోలీస్‌పై వేసి చేతులు దులుపుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనల మేరకు అమ్మకాలు జరుకుంటే పెద్దగా ఇబ్బందులు లేవు. గ్రామాలలో విచ్చలవిడి బెల్ట్‌షాపుల అమ్మకాల వల్ల యువతరం భవిష్యత్తు అందకారంలోకి వెళ్లిపోయే పెను ప్రమాదం పొంచి ఉందని సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల నేతలు, బెల్ట్‌షాపులు నిషేదించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. పల్లెల్లో పెరుగుతున్న ఈ మద్యం మత్తును ఎక్సైజ్, సివిల్ పోలీస్ శాఖ అధికారులు అరికట్టకపోతే భవిష్యత్తు తరాలు అందకారంలోకి వెళ్లే ప్రమాదం పొంచి ఉంది. ఇంత వరకు బాగానే ఉంది. డివిజన్ పరిధిలో బ్రాండి షాపులు, బార్ షాపులు బెల్ట్‌షాపులు అందిస్తున్న ముడుపులు ఇంచుమించు 50లక్షల రూపాయలు ప్రతినెల ఎవరి జూబుల్లోకి వెళ్తున్నాయని డివిజన్ పరిధిలోని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు.



అనుసంధాన రోడ్లు అధ్వానం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త





ఏండ్లు గడుస్తున్న అనుసంధాన రోడ్ల మరమ్మత్తులకు నోచుకోక అధ్వానంగా తయారయ్యాయి. దీంతో రోడ్ల వెంబడి వెళ్లేందుకు వాహనదారులు, ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. వర్షాలకు రోడ్లన్నీ గుంతలమయంగా మారడంతో పాటు ఇరువైపుల ఏపుగా చెట్లు పెరిగి ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కనీసం వాటి మరమ్మత్తులకు పాలకులు మొగ్గుచూపడం లేదు. ఈక్రమంలో గుంతలరోడ్లపైన ప్రయాణం సాగకతప్పడం లేదు. పాలకులు ఎన్నికల ముందు హామీలు ఇవ్వడమే తప్ప వాటిని పట్టించుకున్న పాపన పోలేదు. ఇది చేస్తాం అది చేస్తాం ప్రలోబలకు గురిచేయడమే తప్ప ప్రజలకు చేసింది ఏమిలేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. తారు రోడ్డు దేవుడెరగు కనీసం తట్టెడు మట్టిపోసయిన మరమ్మత్తులు చేసేందుకు దిక్కులేదానే ప్రశ్నిస్తున్నారు. అనుసంధానాల రోడ్ల ద్వారానే దూర భారం తగ్గడంతో పాటు సమయం ఆధా అవుతుంది. నిత్యం పెట్రోల్, డిజిల్ ధరలు పెంచడానికి తప్ప రోడ్ల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయటం పట్ల ఆలోచన చేయడం లేదని వాహనాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల అనుసంధాన రోడ్ల మరమ్మత్తులు చేసేందుకు నిధుల మంజూరుకు గ్రహనం పట్టింది. మామిడిపల్లి ఏస్గల్‌కు, కనగర్తి నుండి మల్కపేట, ఏగ్లాస్పూర్ నుండి నిమ్మపల్లి, కొలనూర్ నుండి బోనాల, రాజన్నగొల్లపల్లి నుండి కొలనూర్, సుద్దాల నుండి లింగంపల్లి, సుద్దాల నుండి చంద్రగిరి, సుద్దాల నుండి మంగళ్లపల్లి, ఈ రోడ్లు పూర్తిగా రాకపోకలకు ఇక్కట్లుగా మారాయి. ఏండ్లు గడిచినప్పటికీ ఈ రోడ్లపై తట్టెడు మొరంపోసేందుకు కూడా ముందుకు రాకపోవడంతో ప్రజలు నిత్య ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి రోడ్ల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

-స్నేహితుల దినోత్సవం సందర్భంగా

పూర్వ విద్యార్థుల గురువులకి సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురానిపేట్ గవర్నమెంట్ హై స్కూల్ 1985-86 సంవత్సరం స్నేహితుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జగిత్యాల పట్టణంలో నీ పిఎంఆర్ గ్రాండ్ బంకెట్ హాల్లోఆదివారం రోజు సంబరాలు అంబరాన్ని అంటినాయి. స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహితులు కలవడంతో పాటు వారికి చదువు నేర్పిన గురువులను గౌరవంగా పిలుచుకొని సన్మానించి గురువుల ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గురువులు కైలాసం, రాజమౌళి, మల్లేశం , సుదర్శన్ రావు పాల్గొని అప్పటి మధుర స్మృతులు మళ్లీ నెమరు వేసుకుంటూ వేడుకకు వన్నె తెచ్చారు. ఆర్గనైజర్లు పడకంటి రమేష్, శ్రీనివాస్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన స్నేహితుల ఆత్మీయ సమ్మేళనం దాదాపు 45 మంది కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని గురువుల సత్కారాలతో, గురువులు అందించిన విలువలతో వివిధ వృత్తులలో రాణిస్తున్నామని పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా కాలక్షేపం చేసి పాత అనుభూతులను మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి పరామర్శ

మరిపెడ,ఆగస్టు 2,ప్రభాతవార్త:

మరిపెడ పట్టణంలోని 15వ వార్డు పరిధిలోని కిచ్చాతండాకు చెందిన లూనావత్ కాస్యా (95), అలాగే 6వ వార్డు పరిధిలోని బోడ తండాకు చెందిన బోడ దసర మృతి చెందగా ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి వారి నివాసాలకు వెళ్లి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రమేష్, నరేష్, సుధాకర్, చంద్రు, లక్పతి, హేమ్లా తదితరులు పాల్గొని మృతులకు నివాళులర్పించారు.

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త

పట్టణంలోని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలను ఆదివారం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, స్నేహితులు, మహిళా వాకర్స్ ఉత్సాహంగా పాల్గొని పరస్పర స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమానికి వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ ఎస్సార్ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫేసర్, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ డా.పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్నేహం మనిషి జీవితంలో ఎంతో విలువైన బంధమని, ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు మంచి స్నేహబంధాలను కొనసాగించడం ద్వారా ఆనందం, ఆత్మీయత పెరుగుతాయని అన్నారు. ప్రతిరోజూ వాకింగ్ చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు, వాకర్స్ మధ్య స్నేహభావం, ఐక్యతను పెంపొందించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడపు సదానందం, కోశాధికారి సంకినేని కృష్ణ, స్టేడియం ఇన్‌చార్జి, కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్, సభ్యులు కేశపాక అశోక్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



బావిలో పడి యువతి మృతి

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన బోగం సంజీవ్ కుమార్తె బోగం ప్రసన్న లక్ష్మి (30) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతురాలు ప్రసన్న లక్ష్మి గత గత కొంతకాలంగా మానసిక రుగ్మతతో బాధపడుతోంది. ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 5 గంటల మధ్య ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆమె తమ ఇంటి ఆవరణలో ఉన్న బావి నుండి నీళ్ల తోడుకుంటుండగా ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడిపోయిందని, నీటిలో మునగడంతో ఊపిరి ఆడక ప్రాణాలు విడిచింది అని తన తండ్రి పిర్యాదుతో ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఫ్రెండ్ షిప్ డే రోజు విషాదం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



స్నేహితుల దినోత్సవం రోజు విషాదం చోటు చేసుకుంది. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ యం డి వద్దకు స్నేహితులతో కలిసి సరదాగా డ్యామ్ బీవ్ వద్దకు వెళ్లి నీటి లో మునిగి ఆల్గునూర్ కు చెందిన గోల్కొండ మణి ప్రసాద్ (23) మృతి చెందారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

జమ్మికుంట/ హుజురాబాద్. ప్రభాతవార్త:





కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద ఆర్టీసీ బస్సును లారీ ఢీకొని పలువురికి తీవ్ర గాయాలు అయిన సంఘటన హుజూరాబాద్ పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ నుండి కరీంనగర్ కు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ప్రైవేట్ లారీ వెనుక నుండి ఢీకొట్టడంతో పలువురు తీవ్ర గాయాలపాలు అయ్యారు. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 33 మంది ప్రయాణికులు ఉన్నట్లు పలువురు తెలిపారు. గాయపడిన వారిని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ అజాగ్రత్త వల్ల ఈ ప్రమాదం జరిగిందని ప్రయాణికులు తెలిపారు.

మండల పార్టీ నాయకుల ప్రగాఢ సంతాపం

చెన్నారావుపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్‌రెడ్డి అకాల మరణం పట్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్, మాజీ ఎంపిపి జక్క అశోక్‌ల ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఆదివారం నల్లబెల్లి మండల కేంద్రానికి చేరుకున్నారు. పెద్ది చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళ్లర్పించారు. అలాగే రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటి చైర్మన్ చింతకింది వంశీ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, నాయకులు ములుక సాంబయ్య, బోడ సమ్మునాయక్, బాదావత్ వీరన్న, మొగిళి కేశవరెడ్డి,ఆంగోతు వీరాసింగ్, బోడ మురళీనాయక్, మల్లాడి వీరారెడ్డి, బానోతు గణేష్, మేడి సతీష్ తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

దుగ్గొండి, ఆగస్టు 2, ప్రభాతవాం

మండలంలోని మరిప్రల్లి గ్రామానికి చెందిన మైదం గణేష్ గుండెపోటుతో మృతిచెందగా గ్రామ సర్పంచ్ డ్యాగం సుజాత సుధాకర్ ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ పరామర్శలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుంట రాజుకుమార్,ఉప సర్పంచ్ బోయిని రంజిత్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

శతాధిక వృద్ధురాలు మృతి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని సుద్దాల గ్రామంలో వంగాల ఈరవ్వ (102) అనే శతాధిక వృద్ధురాలు ఆదివారం మృతిచెందింది. మృతురాలి భర్త నారాయణ గతంలోనే మరణించగా వీరికి ముగ్గురు కుమారులు, 9మంది కూతుళ్లు ఉన్నారు. వారికి వివాహమై మనుమడు, మనుమరాళ్ల వివాహం కూడా అయింది. అయితే ఈరవ్వ ఎవ్వరిపై ఆధారపడకుండా తన పనులు తానే చేసుకుంటుండేది. ఉన్నట్టుండి ఆకస్మాత్తుగా ఈరవ్వ మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

మద్యానికి బానిసై బిహారీ కూలీ మృతి



ఇల్లంతకుంట,ప్రభాత వార్త

మండలంలోని కేశన్నపల్లె గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.బీహార్ రాష్ట్రానికి చెందిన వలస కూలీ రఘు సదా (27) మద్యానికి బానిసై పురుగుల మందు తాగడంతో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు స్థానిక ఎస్సై అశోక్ తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఉపాధి కోసం కుటుంబంతో కలిసి బీహార్ నుంచి కేశన్నపల్లెకు వచ్చిన రఘు సదా కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు.మద్యం మత్తులో శుక్రవారం పురుగుల మందు తాగాడు.గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.అయితే పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతి చెందాడు.మృతుడికి భార్య సవీణ,ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు.కుటుంబ పెద్దను కోల్పోవడంతో భార్య,చిన్నారులు శోకసంద్రంలో మునిగిపోయారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మహిళా పై దాడి చేసి గాయపరచిన ముగ్గురుపై కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము కోర్కల్ గ్రామానికి చెందిన ఓ మహిళ ను భూవివాద ములో అదే గ్రామానికి చెందిన కర్ర గణపతి రెడ్డి,కర్ర రాంగోపాల్ రెడ్డి,ఓ మైనర్ బాలుడు ఆ మహిళను తీవ్రంగా దాడి చేసి,తీవ్ర ఇబ్బందులకు గురి చేసినందున బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై ఆవుల తిరుపతి ఆదివారం తెలిపారు.

బావిలో పడి వృద్ధుడి మృతి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిప్పాయిపల్లి గ్రామంలో ఆదివారం విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గట్ల తిరుపతిరెడ్డి (82) ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందారు. కొడిమ్యాల ఎస్ఐ ఎ. నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడి కుమారుడు గట్ల రాజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గట్ల తిరుపతిరెడ్డి వృద్ధాప్య కారణాల రీత్యా మతిస్థిమితం సరిగా లేకుండా ఉండేవారని, ఆదివారం ఉదయం ఇంటి సమీపంలోని వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన ఆయన ప్రమాదవశాత్తు బావిలో పడిపోయి మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎ. నరేష్ కుమార్ తెలిపారు.

ద్విచక్ర వాహనం నుండి పడి యువకుడికి గాయాలు



చందుర్తి / ప్రభాతవార్త చందుర్తి మండలం బండపల్లిఎన్గల్ గ్రామాల మధ్య శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం ఎన్గల్ గ్రామానికి చెందిన పులి ప్రణయ్ (22) అనే యువకుడు బైక్ పై కోనరావుపేట మండలం బావు సాయిపేటకు వెళ్లి తిరిగి వస్తుండగా అదుపు తప్పి రోడ్ ప్రక్కన పడడంతో తలకు గాయాలయ్యాయి. శనివారం తెల్లవారున గ్రామస్తులు రోడ్డు పక్కన పడి ఉన్న యువకుడిని గమనించి 108కి సమాచారం అందించారు. ఆంబులెన్స్ సిబ్బంది ప్రశాంత్ నరేందర్ లు సకాలంలో చేరుకొని ప్రధమ చికిత్స చేసి సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడు

బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ

కోరుట్ల, ప్రభాతవార్త :

నిత్యం మనకు సాక్షాత్కరించే ప్రత్యక్ష దైవమే సూర్య భగవానుడని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు, పురాణ ప్రవర బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో చేపట్టిన అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా శ్రీ బ్రహ్మ మహాపురాణ ప్రవచన సప్తాహం 2వ రోజు కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహేశ్వర శర్మ ప్రవచనం చేస్తూ ప్రతిరోజు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు మనకు కాంతిని ప్రసాదించి కాపాడే సూర్య భగవానుడు ప్రత్యక్ష దైవమన్నారు. ఆ సూర్య భగవానుని పవిత్ర క్షేత్రం కోణార్కలో ఉందని, అక్కడ స్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అన్నారు. సంవత్సరమంతా రకరకాల కిరణాలతో మనకు వెలుగుల నిచ్చే సూర్యుణ్ణి ద్వాదశ సూర్యులుగా సనాతన ధర్మం అభివర్ణించిందన్నారు. మూడు



కాలాల్లో, ఆరు రుతువుల్లో, ఒక్కో రోజు ఎన్ని వేల సంఖ్యలో సూర్యకిరణాలు భూమి మీదకి వస్తాయో ఖచ్చితమైన లెక్క శాస్త్ర ప్రకారం చెప్పబడిందన్నారు. అలాంటి ప్రత్యక్ష దైవం సూర్య భగవానున్ని భక్తితో ఆరాధిస్తే కోరికలన్నీ నెరవేరి ముక్తి లభిస్తుందని సూతమహర్షి శౌనకాది మహామునులకు తెలియజేసిన విధానం, వ్యాసుల వారి ద్వారా మనకు ఈ పురాణంలో చెప్పబడిందని మహేశ్వరశర్మ వివరించారు. మొదట సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, అయ్యప్ప దేవాలయ వ్యవస్థాపకులు చిదురాల నారాయణ గురుస్వామి దంపతులు గురువందనం చేశారు. కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారామ్, పురాణ కమిటీ చైర్మన్ పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్, నిర్వాహకులు మంచాల రాజలింగం, అల్లాడి ప్రవీణ్, దొంతుల సుందర వరద రాజన్,కట్టుకోల జనార్ధన్,



ఎలిమిల్ల రాంనారాయణ, ఓటారి చిన్న రాజన్న, కటుకం రంజీత్, రుద్ర సుధాకర్, భాషెట్టి కిషన్, గొడ్డుబర్ల రాజగంగారం, శక్కరి అశోక్, చౌదరి సూర్యకాంత్, ఎల్మి బుచ్చన్న, గంప శివకుమార్, ఎనుగందుల రాజేంద్రప్రసాద్, ఎలగందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గడి పాఠశాలలో ఘనంగా గోరింటాకు వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :





కోరుట్ల పట్టణంలోని ప్రాథమిక పాఠశాల, ఎస్.ఆర్.ఎస్.పీ క్యాంప్ (గడి), కల్లూరు రోడ్ లో ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు మాట్లాడుతూ, గోరింటాకు మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, కుటుంబ బంధాలను, ఆనందాన్ని, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించే ఆచారమని వివరించారు. విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ రహూఫ్, పూర్ణచందర్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, ధనలక్ష్మి, సుమలత, సరస్వతి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని గోరింటాకు వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో సాంప్రదాయ వాతావరణం నెలకొని, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి ఈ వేడుకను విజయవంతం చేశారు.

ప్రైవేటీకరణ వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమం

నల్లబెల్లి,ఆగస్టు 2, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం విద్యా వైద్యం విద్యుత్ రంగాల ప్రైవేటీకరణ, రైతు పంటలు కొనుగోలుపై 35 శాతం పరిమితి, ఉపాధిహామీ పథకంపై ఆంక్షలు, అధికధరలపై వ్యతిరేకంగా సిపిఐ దేశవ్యాప్తంగా పాద యాత్రలు, ప్రజల సంతకాల సేకరణ వంటి ఉద్యమాన్ని చేపట్టనున్నదనీ సిపిఐ వరంగల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి అన్నారు. మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ విస్తృత స్థాయి సమావేశం కొనకటి రమేష్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కుమార స్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నేడు అన్ని రంగాలను ప్రైవేటుపరం చేస్తూ అధిక ధరలు పెంచుతూ పేద మధ్యతరగతి ప్రజల బతుకులను ఛిద్రం చేస్తున్నదన్నారు. విద్యా వైద్యం ప్రైవేటీకరణ మూలంగా పేద మధ్యతరగతి ప్రజలు చదువును ఆరోగ్యాన్ని కొనలేక పోతున్నారన్నారని ఆయన వాపోయారు . అడ్మిషన్ లు డొనేషన్లు కోచింగ్ ల పేరుతో



ప్రైవేటు విద్యా సంస్థలు లక్షలాది రూపాయలను ప్రజలనుంచి గుంజుతుండటం ఒకవైపు, ప్రశ్నా పత్రాలు లీకులు మరోవైపు, జరుగుతున్నాయన్నారు. లక్షలాది ప్రభుత్వ పోస్టులున్నా భర్తీ చేయకపోవడంతో ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని దివాళా తీసే విధంగా కల్తీ విత్తనాలు ఎరువులు పురుగుమందులకు తోడు మార్కెట్ సౌకర్యాలు లేకా , పంటలు కొనుగోలు చేయకపోవడంతో పాటు 35 శాతం మించి పంటలను కొనుగోలు చేయమంటూనే అమెరికా ట్రేడ్ డీల్ తో స్వదేశీ రైతాంగాన్ని నట్టేట ముంచే విధానాలు చేపట్టడంతో రైతాంగం దివాళ తీస్తారన్నారని ఆయన దుయ్యబట్టారు. వ్యవసాయకూలీలకు ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి రాష్ట్రాలపై 40శాతం భారం మోపడంతో రాష్ట్రాలపై అధిక భారాలు పడి రాష్ట్రాల వాటా జమచేయకపోతే కేంద్రం ఇచ్చే 60 శాతం నిధులు సైతం నిలాపేస్తామనడం ద్వారా ఉపాధి హామీ పథకం నిర్వీర్యం అవుతుందన్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఆగస్టు 4 నుంచి 10 వరకు ప్రజల దగ్గరకు సిపిఐ వెళుతుందన్నారు. అనంతరం మండల కార్యదర్శి బట్టు సాంబయ్యను వ్యక్తిగత కారణాలతో తగ్గించి నూతన మండల కార్యదర్శిగా పరికి కోర్నేలు సహాయ కార్యదర్శులుగా కడియాల క్రాంతి కుమార్ మామిండ్ల పెద్ద ఐలయ్యను సమావేశం నిర్ణయించిందన్నారు. ఈ సమావేశంలో మర్రి రమేష్ అనుమాండ్ల కొంరెల్లి రవి తదితరులు పాల్గొన్నారు .



వివాహిత అదృశ్యం

హుజూర్‌నగర్ క్రైమ్,ఆగస్టు 02, ప్రభాతవార్త:



కుటుంబ కలహాలతో ఎవ్వరికి చెప్పకుండా వివాహిత ఇంటినుండి వెళ్ళిపోయిన ఘటన హుజూర్‌నగర్ పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పీర్లకొట్టం బజారు లో నివాసం ఉంటున్న భార్య లక్ష్మీ ప్రసన్న ఆదివారం ఉదయం ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయి తిరిగి రాలేదు. దీంతో భర్త భూతం మణి,కుటుంభ సభ్యులు కలిసి బంధువులు, తెలిసిన వారి వద్ద వాకబు చేసినా ఆమే ఆచూకీ లభించలేదు. దీంతో లక్ష్మీ ప్రసన్న తల్లి కదిరబోయిన స్వరూప పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ కలహాల వల్లనే తన కూతురు ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ హనుమానాయక్ తెలిపారు.

ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా రమేష్

నల్లబెల్లి, ఆగస్టు 2,ప్రభాతవార్త :



వరంగల్ జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా కార్యదర్శిగా నల్లబెల్లి మండలం నాగరాజు పల్లె శివారు వల్లె నరసయ్య పల్లి గ్రామానికి చెందిన వల్లె రమేష్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతను అప్పగించడానికి సహకరించిన ఓబీసీ జిల్లా మోర్చా కార్యదర్శిగా ఎన్నిక చేయడంలో సహ కరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్ నర్సంపేట కంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు నియోజకవర్గ, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు తనపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన అధిష్టానానికి పార్టీకి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రమేష్ యాదవ్ పేర్కొన్నారు.

స్నేహితుల దినోత్సవం వేడుకలు.. రామప్పలో సందడి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త:



స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా పాలంపేట గ్రామంలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన చారిత్రక రామప్పదేవాలయ ప్రాంతం లో స్నేహితులంతా ఒకే చోట చేరి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు నిర్వహించుకున్నారు. ఉదయం నుంచే కుటుంబ సభ్యులతో కలిసి రామప్పకు చేరుకున్న వారు ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పరిసరాలు, రామప్ప చెరువు ప్రాంతంలో కలిసి సందడి చేశారు. పాత స్నేహితులంతా కలిసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇదే రోజు ప్రభుత్వ సెలవు దినం ఆదివారం కావడంతో రామప్ప పరిసర ప్రాంతాలు మొత్తం పర్యాటకులతో సందడిగా మారాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ సరదాగా గడిపారు. కుటుంబ సభ్యులు,చిన్నారులతో కలిసి ఆటపాటలు, ఆత్మీయ సంభాషణలతో కాలక్షేపం చేశారు. చాలాకాలం తర్వాత అందరూ ఒకే చోట కలవడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఏడాది స్నేహితుల దినోత్సవాన్ని ఇదే విధంగా కలిసి జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు. స్నేహబంధం ఎప్పటికీ చిరస్థాయిగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ వేడుకలను ముగించారు.

సీపీఎంలో చేరిన సామాజిక కార్యకర్త చోల్లేటి రమ

జాజిరెడ్డిగూడెం, ఆగస్టు 2 (ప్రభాత వార్త):

జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, సీనియర్ ప్రెస్ రిపోర్టర్ చోల్లేటి రమణ ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) (సీపీఎం)లో చేరినట్లు పార్టీ నాయకులు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్లో జరిగిన కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పార్టీ కండువా కప్పి రమణను పార్టీలోకి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన రమణ సీపీఎంలో చేరడం పార్టీకి బలం చేకూర్చే అంశమని అన్నారు. జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ పేదలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం పోరాడే సీపీఎం ఆశయాలను విశ్వసించి రమణ పార్టీలో చేరడం అభినందనీయమని పేర్కొన్నారు. చోల్లేటి రమణ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి,



సామాజిక న్యాయం కోసం ఎర్రజెండా స్ఫూర్తితో నిరంతరం పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముల్కలపల్లి రాములు, చెరుకుయాక లక్ష్మి, మట్టిపెల్లి సైదులు, కొట గోపి, నాగారపు పాండు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, సీపీఎం మండల కార్యదర్శి వజ్జే శ్రీనివాస్, మండల నాయకులు శిగ వెంకన్న, వజ్జే సైదయ్య, సంపతి వెంకన్న, గ్రామ కార్యదర్శి కొమ్ము విజయ్, 11వ వార్డు సభ్యురాలు కోటమర్తి సుజాత, డీవైఎఫ్ఐ నాయకులు శిగ శ్రీకాంత్, వజ్జే సాయి, శిగ వినయ్ తదితరులు పాల్గొన్నట్లు ఆ పత్రికా ప్రకటనలో తెలిపారు.

బేగంపేట పద్మశాలి సంఘం కార్యవర్గ కమిటీ ఎన్ని

రాజాపేట, ఆగస్టు 02 ప్రభాతవార్త...



మండలంలోని బేగంపేట పద్మశాలి సంఘం కార్యవర్గ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెంట గోపాల్, ఉపాధ్యక్షుడిగా చెడదీపు వర్ధేష్, జనరల్ సెక్రటరీగా చిన్నం బాలస్వామి కోశధికారి గా బోగా కమలాకర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం కమిటీ హాల్ నిర్మాణంతో పాటు ఈనెల 30న శ్రావణ మాస బోనాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు భోగ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుల దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన జనని స్వచ్ఛంద సేవా సం స్థ

ఆలేరు, ఆగస్టు 2 (ప్రభాతవార్త):



ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని జనని స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్, వ్యవస్థాపకుడు మైదం భాస్కర్ పిలుపునిచ్చారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆలేరు పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో "మొక్కలు నాటుదాం భవిష్యత్ తరాలకు హరిత బాట వేయుదాం" అనే నినాదంతో జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు ఉత్సాహంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మైదం భాస్కర్ మాట్లాడుతూ, సంస్థ సభ్యులతో కలిసి హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణే సమాజ శ్రేయస్సుకు పునాది అని పేర్కొంటూ, హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు పేరుపు ఆనంద్, కన్వీనర్ కమలాకర్ కుంతావత్, కోశాధికారి ఆలేటి శ్రీకాంత్, మహిళా కన్వీనర్ మైదం భాను, చింతకింది వెంకటేష్, మైదం రాజేష్, పడాల రాజు, దీపక్ చారి, గుజ్జ ఉదయ్, పేరపు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

నూతనకల్.. ఆగస్టు 02 ప్రభాతవార్త...



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆదివారం ఫ్రెండ్షిప్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు పూర్వ విద్యార్థులు ఒకేచోట చేరి తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలలో చదువుకున్న రోజులను స్మరించుకుంటూ ఉపాధ్యాయులతో ఆత్మీయంగా ముచ్చటించారు. స్నేహం జీవితంలో అమూల్యమైన సంపద అని, పాఠశాలలో ఏర్పడిన స్నేహబంధాలు జీవితాంతం కొనసాగాలని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

తాటి చెట్టు పైనుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

జాజిరెడ్డిగూడెం, ఆగస్టు 2 (ప్రభాత వార్త):

జాజిరెడ్డిగూడెం మండలంలోని లోయపల్లి గ్రామానికి చెందిన మంచాల చిన్న లక్ష్మీనరసయ్య ఆదివారం సాయంత్రం కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయనకు రెండు కాళ్లు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి బాధితుడిని ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో ఈ ఘటన స్థానికులను కలచివేసింది.

సర్ ప్రక్రియ పూర్తి చేయడంపై సన్మానం

మునగాల, ఆగస్టు 2, ప్రభాతవార్త :



సర్ ప్రక్రియ పూర్తి చేయడం పట్ల బిఎల్ఓ లను కాంగ్రెస్ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సంపూర్ణ స్థాయిలో సర్ ప్రక్రియ బిఎల్వోలు, విజయవంతం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో పూర్తిస్థాయిలో ఓటర్లను గుర్తించి ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే విధంగా చేయడం జరిగిందన్నారు. అనంతరం వారికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాల కోసం వరద పాయసం



మోతె ఆగస్టు 2 ప్రభాత వార్త

..వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ మోతె మండలంలోని సర్వరం గ్రామంలో ముదిరాజ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం వరద పాయసం కార్యక్రమం నిర్వహించారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాన్ని కొనసాగిస్తూ ముదిరాజ్ సోదరులు పాయసం తయారు చేసి గ్రామ దేవతకు ప్రతీకగా భావించే దేవుని బండపై వరద రూపంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూడ్ నాగేష్, ఉపసర్పంచ్ పల్సు మల్సూర్, ముదిరాజ్ సొసైటీ సభ్యులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

స్నేహ బంధానికి నిదర్శనంగా ఫ్రెండ్షిప్ డే సంబరాలు

తుంగతుర్తి. ఆగస్టు 2. ప్రభాత వార్త

మండల కేంద్రంలో ఆదివారం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆత్మీయ పలకరింపులతో ఫ్రెండ్షిప్ బాండ్లనుఒకరి చేతికి ఒకరు కట్టుకొని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ జీవితంలో స్నేహ బంధానికి మించింది మరొకటి లేదనితమ స్నేహ బంధాన్ని చాటుతూ ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్ లు కట్టుకున్నారు. రంగురంగుల చీరలు, డ్రెస్ లతో అందరూ కలిసి ఫ్రెండ్షిప్ డే ను జరుపుకున్నారు "స్నేహం అనేది నిస్వార్థమైనది. కష్టసుఖాలలోతోడుగా నిలిచేదే నిజమైన స్నేహం అనేది ఒకటేఅని అన్నారు. నేటి బిజీ లైఫ్ లో ఇలాంటి వేడుకలు మనుషుల మధ్య అనుబంధాన్ని పెంచుతాయని



తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలంతా ఉత్సాహంగా పాల్గొని స్నేహానికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.

శ్రీ గణేష్ యూత్ అధ్యక్షునిగా బండపల్లి చందు

నూతనకల్.. ఆగస్టు 02 ప్రభాతవార్త.

. మండల కేంద్రానికి చెందిన శ్రీ గణేష్ యూత్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు కమిటీ అధ్యక్షునిగా బండపల్లి చందు ఉపాధ్యక్షులుగా నెల్లుట్ల మహేష్ ఉప్పుల మురళి ప్రధాన కార్యదర్శిగా బత్తిని మురళి కార్యదర్శిగా వీరమల్ల భాను కోశాధికారిగా కలం చర్ల సంతోష్ తాళ్లపల్లి మహేష్ వర్కింగ్ ప్రెసిడెంట్గా బండి మహేష్ బూడిద శ్రీకాంత్ బండపల్లి మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షునిగా ఎన్నుకోబడిన చందు మాట్లాడుతూ తనమీద నమ్మకం ఉంచి తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

వెట్టి చాకిరి నిర్మూలన, మానవ అక్రమ రవాణా పైన అందరికీ అవగాహన ఉండాలి.

ప్రభాతవార్త సుబేదారి :

శనివారం రోజున హనుమకొండ జిల్లా న్యాయ సేవాసాధికారత సంస్థ మరియు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సంయుక్తంగా హనుమకొండలోని సుబేదారిలోని అచ్యుతాభవన్ నందు పోలీసు ,రెవెన్యూ, కార్మిక శాఖల అధికారులతో వెట్టిచాకిరి నిర్మూలన మరియు మానవ అక్రమ రవాణా నిర్మూలన పైన అవగాహన కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా న్యాయ సేవా సాధికారత సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి రామలింగయ్య హాజరై మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాసాధికారిత సంస్థ ఆధ్వర్యంలో బాధితుల పక్షాన వారికి న్యాయం చేయడంతో పాటు సమాజంలో అన్ని వర్గాలకు పూర్తి అవగాహన కల్పించడానికి చొరవ చూపుతామని ఎవరైనా కార్మికులను, పిల్లలను పెట్టి చాకిరిలో బంధించినట్టయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు అంతేకాకుండా ప్రభుత్వ శాఖలు పోలీసు, రెవెన్యూ లేబర్ ,మరియు స్వచ్ఛంద సంస్థలకు తప్పనిసరిగా జిల్లా న్యాయ సేవ సాధికారత సంస్థ తమ సహకారం అందిస్తుందని తెలిపారు

ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో జువ్వాడి నర్సింగ్ రావుకి ఘన సన్మానం

మెట్‌పల్లి, డివిజన్, ప్రభాతవార్త :





తెలంగాణ రాష్ట్ర తొలి వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన జువ్వాడి నర్సింగ్ రావుని ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, వెలమ సమాజ అభ్యున్నతి, సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెలమ కార్పొరేషన్‌కు తొలి చైర్మన్‌గా జువ్వాడి నర్సింగ్‌రావు నియమితులు కావడం సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో వెలమ కార్పొరేషన్ ద్వారా సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలై, సమాజ అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం జువ్వాడి నర్సింగ్‌రావుని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు, వెలమ సంఘ ప్రతినిధులు, ప్రముఖులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెద్ద చెరువుకు గండి కొట్టడం వలన మత్స్యకారులకు తీవ్ర నష్టం

గంగపుత్ర సంఘం అధ్యక్షులు విజయ్

మెట్‌పల్లి అర్బన్ , ప్రభాతవార్త:

మెట్పల్లి పెద్ద చెరువు గత వారంలో కురిసిన వర్షాలకు నిండుకుండలా ఉండే పెద్ద చెరువును అధికారులు గండి కొట్టి నీటిని తీసివేయడంతో మత్స్యకారులకు తీవ్ర నాష్టం జరుగుతుందని ఆదివారం గంగపుత్ర సంఘం అధ్యక్షులు సుంకేట విజయ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తక్షణమే గండిని మూసివేసి నీటిని , చేప పిల్లలను వృధాగా పోకుండా చూడాలని విజయ్ డిమాండ్ చేశారు .గత వారంలో కురిసిన భారీ వర్షాలకు మెట్పల్లి పెద్ద చెరువు పూర్తిగా నిండక ముందే గండి కొట్టి నీటిని వృధాగా వదలడంతో గంగ పుత్రుల జీవన ఉపాధి అయిన చేపలు పూర్తిగా వెళ్లిపోవడం జరిగింది .చెరువు నిండితే మత్తడి ద్వారా నీరు పోయే అవకాశం ఉన్న అధికారులు మాత్రం గండి కొట్టడం జరిగింది.అంతకుముందు కురిసిన



వర్షాలకు గంగ పుత్రులు చేప పిల్లలు తీసుకు వచ్చి చెరువులో పోయడం జరిగింది ఈ గండి కొట్టడం వలన మత్స్యకారులకు జీవనోపాధి అయిన చేప పిల్లలు కొట్టుక పోవడం జరిగింది. ఈ గండి తో గంగ పుత్రులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది తక్షణమే ఆ గండిని పూడ్చి మత్తడి ద్వారా నీరు పోయే మార్గాన్ని చేయాలని అధికారులను కోరారు. చేప పిల్లలు పోవడం ద్వారా నష్టపోయిన గంగ పుత్రులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ఆషాడ మాసంలో
వాసవి మాతకు ప్రత్యేక పూజలు

మల్లాపూర్, ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని మల్లాపూర్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం శాకాంబరి అవతారంలో అమ్మవారికి విశేష అలంకరణను వైభవంగా నిర్వహించారు. కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో అలంకరించిన శాకాంబరి రూపంలో అమ్మవారు భక్తులకు కనువిందు చేశారు.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. “పాడిపంటలు పండేలా చూడు అమ్మ“ అంటూ రైతులు, భక్తులు అమ్మవారిని ప్రార్థించారు.అనంతరం ఆషాఢ మాస



విశిష్టతను పురస్కరించుకొని మహిళలకు గోరింటాకు కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా సాగింది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమ అశ్విన్ కుమార్ గుప్తా, కోశాధికారి నూనె శ్రీనివాస్, కార్యదర్శి చింత శశిధర్, నూనె ఆంజనేయులు, కంటాల శ్రీనివాస్, మైలారం నరేష్, సంఘ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర యువజన విభాగ అదనపు
ప్రధాన కార్యదర్శిగా మైలారపు రాంబాబు ప్రమాణ స్వీకారం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర యువజన విభాగం అదనపు ప్రధాన కార్యదర్శిగా మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సంఘం నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు టీ.జీ. వెంకటేష్ సమక్షంలో మైలారపు రాంబాబుతో ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతి, యువతను సంఘ సేవలో భాగస్వామ్యం చేయడం, సేవా కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా మరింత





విస్తరించడంలో నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మైలారపు రాంబాబు మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర యువజన విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ, ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి, యువత సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల ప్రతినిధులు, యువజన విభాగ సభ్యులు తదితరులు పాల్గొని మైలారపు రాంబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా సువర్ణ కంకణ పురస్కారాల మహోత్సవం

– మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రికి ఘన సన్మానం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :సికింద్రాబాద్ ఎస్.పీ. రోడ్డులోని ప్రముఖ హరిహర కళాభవన్‌లో లలిత కళా సమాఖ్య (సేవా, సామాజిక, సాంస్కృతిక సంస్థ – రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం) ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ “సువర్ణ కంకణ“ పురస్కారాల మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులు, ప్రతిభ కనబరిచిన కళాకారులతో పాటు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రిని నిర్వాహకులు సువర్ణ కంకణం, గోల్డ్ మెడల్, జ్ఞాపిక (మెమెంటో) మరియు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, సమాజానికి విశిష్ట



సేవలు అందిస్తున్న వ్యక్తులను గుర్తించి ప్రతిష్టాత్మక పురస్కారాలతో సత్కరించడం అభినందనీయమన్నారు. సేవా, సామాజిక, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి లలిత కళా సమాఖ్య చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లలిత కళా సమాఖ్య ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, కళాకారులు, ఆధ్యాత్మిక వేత్తలు, ఆహ్వానితులు ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



డాక్టర్ డిగ్రీ పొందిన దీకొండ కీర్తనకు పద్మశాలి సంఘం ఘనంగా సన్మానం

మెట్‌పల్లి అర్బన్ , ప్రభాతవార్త:



మెట్టుపల్లి పట్టణ 24వ వార్డ్ కు చెందిన దీకొండ రవి కుమార్తె దీకొండ కీర్తన కు ఇటీవల మెడిసిన్ పూర్తి చేసి డాక్టర్ డిగ్రీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా ఆదివారం పట్టణంలోని 24వ వార్డ్ పద్మశాలి సంఘం ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ... చిన్నతనంలోనే చాలా కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగి డాక్టర్ డిగ్రీ పొందినందున పేద ప్రజలకు అండగా ఉంటు వారి ఆరోగ్యా సమస్యల పట్ల సలహాలు సూచనలు చేస్తూ వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమం లో 24వ వార్డ్ పద్మ శాలి సంఘం అధ్యక్షులు బొద్దుల నారాయణ, గౌరవ అధ్యక్షులు గంగుల లక్ష్మ ణ్, ప్రధాన కార్యదర్శి, మానల రాజారాం, ట్రెజరర్ అల్లకట్టు గోపి, సంఘ బాద్యులు కార్యవర్గ సభ్యులు గుర్రం శ్రీనివాస్, బాస రుద్రయ్య, అల్లకట్టు సత్యనారాయణ, జక్కని చిన్నయ్య, ఎలిగేటి శ్రీనివాస్, గుంటుక రవి, భోగ మోహన్,సురుకుంట్ల శ్రీనివాస్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన మండల సర్వేయర్‌కు సన్మానం

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



మెటుపల్లి మండల సర్వేయర్ పాలెపు గంగనర్సయ్య డిఐ(డిప్యుటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే)గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయనను మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన గంగనర్సయ్య గత రెండు సంవత్సరాలుగా మెటుపల్లి తహసీల్దార్ కార్యాలయంలో సర్వేయర్ గా విధులు నిర్వహిస్తూ.. మండల ప్రజలకు అత్యున్నత సేవలు అందించాడని,ఆయనకు పదోన్నతి లభించడం హర్షనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.కాగా జులై 31న బైంశా డిఐ గా గంగనర్సయ్య బాధ్యతలు స్వీకరించారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కసాడి తిరుపతి,విడిసి అధ్యక్ష,ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్,నోముల రవి,అడ్వకేట్ నేరెళ్ల శ్రీధర్,ప్రభుత్వ లైసెన్స్ సర్వేయర్ దాత్రిక రిషిత్,రైతులు,నాయకులు తుమ్మల శిముడయ్య, దాత్రిక లక్ష్మినారాయణ,దుద్దుల తిరుపతి,చిలివేరి దిలీప్,తిపిరెడ్డి జీవన్ రెడ్డి,చౌటుపల్లి మున్నా,దేశవేని సత్యనారాయణ,చుక్క సాగర్,బండ రాజు,ఏలేటి మహిపాల్ రెడ్డి,సంపంగి ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

సీపీఎంలో చేరిన సామాజిక కార్యకర్త చోల్లేటి రమ

జాజిరెడ్డిగూడెం, ఆగస్టు 2 (ప్రభాత వార్త):

జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, సీనియర్ ప్రెస్ రిపోర్టర్ చోల్లేటి రమణ ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) (సీపీఎం)లో చేరినట్లు పార్టీ నాయకులు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్లో జరిగిన కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పార్టీ కండువా కప్పి రమణను పార్టీలోకి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన రమణ సీపీఎంలో చేరడం పార్టీకి బలం చేకూర్చే అంశమని అన్నారు. జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ పేదలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం పోరాడే సీపీఎం ఆశయాలను విశ్వసించి రమణ పార్టీలో చేరడం అభినందనీయమని పేర్కొన్నారు. చోల్లేటి రమణ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి,



సామాజిక న్యాయం కోసం ఎర్రజెండా స్ఫూర్తితో నిరంతరం పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముల్కలపల్లి రాములు, చెరుకుయాక లక్ష్మి, మట్టిపెల్లి సైదులు, కొట గోపి, నాగారపు పాండు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, సీపీఎం మండల కార్యదర్శి వజ్జే శ్రీనివాస్, మండల నాయకులు శిగ వెంకన్న, వజ్జే సైదయ్య, సంపతి వెంకన్న, గ్రామ కార్యదర్శి కొమ్ము విజయ్, 11వ వార్డు సభ్యురాలు కోటమర్తి సుజాత, డీవైఎఫ్ఐ నాయకులు శిగ శ్రీకాంత్, వజ్జే సాయి, శిగ వినయ్ తదితరులు పాల్గొన్నట్లు ఆ పత్రికా ప్రకటనలో తెలిపారు.

బేగంపేట పద్మశాలి సంఘం కార్యవర్గ కమిటీ ఎన్ని

రాజాపేట, ఆగస్టు 02 ప్రభాతవార్త...



మండలంలోని బేగంపేట పద్మశాలి సంఘం కార్యవర్గ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెంట గోపాల్, ఉపాధ్యక్షుడిగా చెడదీపు వర్ధేష్, జనరల్ సెక్రటరీగా చిన్నం బాలస్వామి కోశధికారి గా బోగా కమలాకర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం కమిటీ హాల్ నిర్మాణంతో పాటు ఈనెల 30న శ్రావణ మాస బోనాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు భోగ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుల దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన జనని స్వచ్ఛంద సేవా సం స్థ

ఆలేరు, ఆగస్టు 2 (ప్రభాతవార్త):



ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని జనని స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్, వ్యవస్థాపకుడు మైదం భాస్కర్ పిలుపునిచ్చారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆలేరు పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో "మొక్కలు నాటుదాం భవిష్యత్ తరాలకు హరిత బాట వేయుదాం" అనే నినాదంతో జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు ఉత్సాహంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మైదం భాస్కర్ మాట్లాడుతూ, సంస్థ సభ్యులతో కలిసి హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణే సమాజ శ్రేయస్సుకు పునాది అని పేర్కొంటూ, హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు పేరుపు ఆనంద్, కన్వీనర్ కమలాకర్ కుంతావత్, కోశాధికారి ఆలేటి శ్రీకాంత్, మహిళా కన్వీనర్ మైదం భాను, చింతకింది వెంకటేష్, మైదం రాజేష్, పడాల రాజు, దీపక్ చారి, గుజ్జ ఉదయ్, పేరపు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

నూతనకల్.. ఆగస్టు 02 ప్రభాతవార్త...



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆదివారం ఫ్రెండ్షిప్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు పూర్వ విద్యార్థులు ఒకేచోట చేరి తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలలో చదువుకున్న రోజులను స్మరించుకుంటూ ఉపాధ్యాయులతో ఆత్మీయంగా ముచ్చటించారు. స్నేహం జీవితంలో అమూల్యమైన సంపద అని, పాఠశాలలో ఏర్పడిన స్నేహబంధాలు జీవితాంతం కొనసాగాలని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

తాటి చెట్టు పైనుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

జాజిరెడ్డిగూడెం, ఆగస్టు 2 (ప్రభాత వార్త):

జాజిరెడ్డిగూడెం మండలంలోని లోయపల్లి గ్రామానికి చెందిన మంచాల చిన్న లక్ష్మీనరసయ్య ఆదివారం సాయంత్రం కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయనకు రెండు కాళ్లు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి బాధితుడిని ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో ఈ ఘటన స్థానికులను కలచివేసింది.

సర్ ప్రక్రియ పూర్తి చేయడంపై సన్మానం

మునగాల, ఆగస్టు 2, ప్రభాతవార్త :



సర్ ప్రక్రియ పూర్తి చేయడం పట్ల బిఎల్ఓ లను కాంగ్రెస్ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సంపూర్ణ స్థాయిలో సర్ ప్రక్రియ బిఎల్వోలు, విజయవంతం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో పూర్తిస్థాయిలో ఓటర్లను గుర్తించి ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే విధంగా చేయడం జరిగిందన్నారు. అనంతరం వారికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాల కోసం వరద పాయసం



మోతె ఆగస్టు 2 ప్రభాత వార్త

..వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ మోతె మండలంలోని సర్వరం గ్రామంలో ముదిరాజ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం వరద పాయసం కార్యక్రమం నిర్వహించారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాన్ని కొనసాగిస్తూ ముదిరాజ్ సోదరులు పాయసం తయారు చేసి గ్రామ దేవతకు ప్రతీకగా భావించే దేవుని బండపై వరద రూపంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూడ్ నాగేష్, ఉపసర్పంచ్ పల్సు మల్సూర్, ముదిరాజ్ సొసైటీ సభ్యులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

స్నేహ బంధానికి నిదర్శనంగా ఫ్రెండ్షిప్ డే సంబరాలు

తుంగతుర్తి. ఆగస్టు 2. ప్రభాత వార్త

మండల కేంద్రంలో ఆదివారం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆత్మీయ పలకరింపులతో ఫ్రెండ్షిప్ బాండ్లనుఒకరి చేతికి ఒకరు కట్టుకొని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ జీవితంలో స్నేహ బంధానికి మించింది మరొకటి లేదనితమ స్నేహ బంధాన్ని చాటుతూ ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్ లు కట్టుకున్నారు. రంగురంగుల చీరలు, డ్రెస్ లతో అందరూ కలిసి ఫ్రెండ్షిప్ డే ను జరుపుకున్నారు "స్నేహం అనేది నిస్వార్థమైనది. కష్టసుఖాలలోతోడుగా నిలిచేదే నిజమైన స్నేహం అనేది ఒకటేఅని అన్నారు. నేటి బిజీ లైఫ్ లో ఇలాంటి వేడుకలు మనుషుల మధ్య అనుబంధాన్ని పెంచుతాయని



తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలంతా ఉత్సాహంగా పాల్గొని స్నేహానికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.

శ్రీ గణేష్ యూత్ అధ్యక్షునిగా బండపల్లి చందు

నూతనకల్.. ఆగస్టు 02 ప్రభాతవార్త.

. మండల కేంద్రానికి చెందిన శ్రీ గణేష్ యూత్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు కమిటీ అధ్యక్షునిగా బండపల్లి చందు ఉపాధ్యక్షులుగా నెల్లుట్ల మహేష్ ఉప్పుల మురళి ప్రధాన కార్యదర్శిగా బత్తిని మురళి కార్యదర్శిగా వీరమల్ల భాను కోశాధికారిగా కలం చర్ల సంతోష్ తాళ్లపల్లి మహేష్ వర్కింగ్ ప్రెసిడెంట్గా బండి మహేష్ బూడిద శ్రీకాంత్ బండపల్లి మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షునిగా ఎన్నుకోబడిన చందు మాట్లాడుతూ తనమీద నమ్మకం ఉంచి తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

వెట్టి చాకిరి నిర్మూలన, మానవ అక్రమ రవాణా పైన అందరికీ అవగాహన ఉండాలి.

ప్రభాతవార్త సుబేదారి :

శనివారం రోజున హనుమకొండ జిల్లా న్యాయ సేవాసాధికారత సంస్థ మరియు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సంయుక్తంగా హనుమకొండలోని సుబేదారిలోని అచ్యుతాభవన్ నందు పోలీసు ,రెవెన్యూ, కార్మిక శాఖల అధికారులతో వెట్టిచాకిరి నిర్మూలన మరియు మానవ అక్రమ రవాణా నిర్మూలన పైన అవగాహన కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా న్యాయ సేవా సాధికారత సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి రామలింగయ్య హాజరై మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాసాధికారిత సంస్థ ఆధ్వర్యంలో బాధితుల పక్షాన వారికి న్యాయం చేయడంతో పాటు సమాజంలో అన్ని వర్గాలకు పూర్తి అవగాహన కల్పించడానికి చొరవ చూపుతామని ఎవరైనా కార్మికులను, పిల్లలను పెట్టి చాకిరిలో బంధించినట్టయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు అంతేకాకుండా ప్రభుత్వ శాఖలు పోలీసు, రెవెన్యూ లేబర్ ,మరియు స్వచ్ఛంద సంస్థలకు తప్పనిసరిగా జిల్లా న్యాయ సేవ సాధికారత సంస్థ తమ సహకారం అందిస్తుందని తెలిపారు

ఐక్య ఉద్యమాలతోనే పీఆర్సీ సాధ్యం :ఎస్టీయూ

- అశాస్త్రీయ టెట్ పరీక్ష రద్దుచేయాలి
- బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలు ఐక్య ఉద్యమాల ద్వారానే పరిష్కారమవుతాయని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) జగిత్యాల జిల్లా శాఖ స్పష్టం చేసింది. ఆదివారం జగిత్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్టీయూ తృతీయ జిల్లా కార్యవర్గ సమావేశంలో పలు కీలక తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బైరం హరికిరణ్, ప్రధాన కార్యదర్శి పాలేపు శివరామకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం రెండున్నరేళ్లు గడిచినా ఆ హామీలను అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. పీఆర్సీ, డీఏలు, పెండింగ్ బకాయిలు, ఇతర సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న సబ్జెక్టులతో సంబంధం లేకుండా అశాస్త్రీయంగా టెట్ పరీక్షను విధించడం సరికాదని, ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించి, ప్రస్తుతం అమలులో ఉన్న విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు తక్షణమే చేపట్టాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, ఉమ్మడి సర్వీస్ నిబంధనలు రూపొందించి ఎంఈఓ, డిప్యూటీ ఈఓ, డైట్ లెక్చరర్ తదితర పోస్టులను భర్తీ చేయాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. అదేవిధంగా జేఎల్ పదోన్నతుల పునరుద్ధరణ, విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, రేషనలైజేషన్ జీఓ-25 సవరణ, జీఓ-317 బాధితులకు శాశ్వత పరిష్కారం, 5571 ఎల్ఎఫ్ఎల్హెచ్ఎం పోస్టుల మంజూరు, గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాల చెల్లింపు, కేజీబీవీ, యూఆర్ఎస్ ఉపాధ్యాయులకు మినిమమ్ టైమ్ స్కేల్ అమలు, పాఠశాల విద్యాశాఖలో జీఓ-190 అమలు వంటి డిమాండ్లను నెరవేర్చాలని తీర్మానించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల సాధనకు రాజీలేని పోరాటమే మార్గమని, నిరంతర ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. ఎస్టీయూ ఆవిర్భవించి 80 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఘనంగా ఉత్సవాలు నిర్వహించాలని కూడా సమావేశంలో నిర్ణయించారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

-మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి

-జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్

- ఘనంగా అండర్-18 ఓపెన్ చెస్

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త:

విద్యార్థులు చిన్ననాటి నుండి ఇష్టపడి చదువుతోపాటు క్రీడలలో రాణించాలని జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ పేర్కొన్నారు.జగిత్యాల





పట్టణంలోని యావర్ రోడ్‌లో గల శ్రీనిధి ఒలింపియాడ్ స్కూల్‌లో శ్రీనిధి ఒలింపియాడ్ స్కూల్, మాస్టర్ మైండ్ చెస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో అండర్-18 ఓపెన్ చెస్ ఛాంపియన్‌షిప్-2026 ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు.టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని సూచించారు. చెస్ వంటి మేధోక్రీడలు ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయని అన్నారు.పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మొత్తం రూ.15,100నగదు బహుమతులు, 28 ట్రోఫీలు అందజేశారు. ప్రథమ విజేతకు రూ.4,000 నగదు బహుమతితో పాటు ట్రోఫీ ప్రదానం చేశారు. పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి ప్రశంసాపత్రం, ఉచిత భోజన సౌకర్యం కల్పించారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో మేధో వికాసానికి ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేఘమాల, రాజశేఖర్, చెస్ కోచ్‌లు అజయ్, శివ, వ్యాయామ ఉపాధ్యాయుడు గౌతమ్, ఉపాధ్యాయులు సురేందర్, నందిని, పూజిత తదితరులు పాల్గొన్నారు.

పాలాస గురుస్వామి కొండల్‌రావుకు సువర్ణ కంకణ సత్కారం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొలాస అయ్యప్ప దేవాలయ గురుస్వామి పాలెపు కొండల్‌రావు హైదరాబాద్‌లోని హరిహర కళా భవన్‌లో ఘనంగా సత్కారాన్ని అందుకున్నారు.లలితా కళా సమాఖ్య వ్యవస్థాపకులు మహేంద్రవాది వేంకటేశ్వరరావు, రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠాధిపతి చాముండేశ్వర స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక,సాంస్కృతిక వేడుకలో ప్రముఖ సినీ నటులు కోట శంకర్‌రావు,హాస్యబ్రహ్మ జెన్నీ,వైవజ్ఞ శర్మల చేతుల మీదుగా ఆయనను విశిష్టంగా గౌరవించారు.కొండల్‌రావు అందించిన సుదీర్ఘ ఆధ్యాత్మిక సేవలను గుర్తించి ఆయనకు స్వాతంత్ర్య దినోత్సవ సువర్ణ కంకణం, అభినందన పత్రం,సత్కార జ్ఞాపికను అందజేయడంతో పాటు అయ్యప్ప సేవా వైభవ సామ్రాట్ అనే గౌరవ బిరుదును ప్రధానం చేశారు.ఈ వేడుక సందర్భంగా దేశంలోని ఏడు విభిన్న రాష్ట్రాల నుంచి ఆధ్యాత్మిక,సాంస్కృతిక, సామాజిక రంగాల్లో అతులిత సేవలు అందించిన 108 మంది ప్రముఖులను కూడా ప్రత్యేక బిరుదులు,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆధ్యాత్మిక వేత్తలు, సాంస్కృతిక ప్రముఖులు,సామాజిక కార్యకర్తలు పాల్గొని సత్కార గ్రహీతలకు తమ అభినందనలు తెలియజేశారు.

జగిత్యాల వార్త



జగిత్యాల అర్బన్ మండల వార్డు సభ్యుల ఫోరం ఇన్‌చార్జిగా లైశెట్టి నాగరాజు



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం తిప్పన్నపేట గ్రామ పంచాయతీ 7వ వార్డు సభ్యుడు లైశెట్టి నాగరాజు వార్డు సభ్యుల ఫోరం జగిత్యాల అర్బన్ మండల ఇన్‌చార్జిగా నియమితులయ్యారు.ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగవల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు జిల్లా ఇన్‌చార్జి షకీల్ ఈ నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ,జగిత్యాల అర్బన్ మండలంలోని వార్డు సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు.వార్డు సభ్యుల హక్కుల పరిరక్షణతో పాటు గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారానికి ఫోరం వేదికగా కృషి చేస్తానని పేర్కొన్నారు.మండలంలోని వార్డు సభ్యుల మధ్య సమన్వయం పెంపొందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో నాగరాజు సమర్థవంతంగా పనిచేస్తారనే నమ్మకం ఉందని ఫోరం నాయకులు వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఫోరం నాయకులు, వార్డు సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యం లో ఆదివారం స్నేహితుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో స్నేహితులు మూకుమ్మడిగా సన్మానించు కున్నారు. ఈ కార్యక్రమం లో హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ స్నేహమే జీవితానికి అసలైన బలం అన్నారు.కాలం మారినా దూరాలు పెరిగినా చెరుగని అనుబంధం స్నేహమన్నారు.కష్టాల్లో చేయూత కన్నీళ్లలో ఓదార్పు అని, రక్త సంబంధం కాకున్నా,జీవితాంతం మన వెంట నడిచే బంధం స్నేహమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథ ము, జిల్లా ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావ్, కోశాధికారి వెలముల ప్రకాష్‌రావు, ఆర్గనై జింగ్ కార్యదర్శులు ఎం.డి యాకూబ్, సయ్యద్ యూసుఫ్, ఎం. డి.ఎక్బల్, కొండాపూర్ యాకుబ్ హుస్సేన్,బాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి రాజేశం గౌడను కలిసిన మాజీ ప్రజాప్రతినిధులు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మోకాలి మార్పిడి శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్,మాజీ సీనియర్ మంత్రి గోడిశెల రాజేశం గౌడ్‌ను ఆదివారం పలువురు నాయకులు ఆయన నివాసంలో కలిశారు. బోయిన్‌పల్లి మాజీ జెడ్పీటీసీ,రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పులి లక్ష్మీపతి గౌడ్, శామీర్‌పేట్ మాజీ జెడ్పీటీసీ అనిత లాలయ్య, కులమాల లక్ష్మీనారాయణ తదితరులు ఆయనను పరామర్శించి శస్త్రచికిత్స వివరాలను, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రాజేశం గౌడ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారి ఆప్యాయ పరామర్శకు రాజేశం గౌడ్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యుత్ సమస్యల పట్ల రైతులు జాగ్రత్త వహించాలి

పోచంపల్లి సబ్ స్టేషన్లో విద్యుత్ ప్రజా బాట

మానకొండూర్ ఏఈ రాచమల్ల సత్యనారాయ

మానకొండూర్, ప్రభాతవార్త :

విద్యుత్ పట్ల రైతులు అత్యంత జాగ్రత్త వహించాలని మానకొండూర్ విద్యుత్ శాఖ ఏఈ రాచమల్ల సత్యనారాయణ తెలిపారు . ఆదివారం విద్యుత్ ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా మానకొండూర్ సెక్షన్ పరిధిలోని పోచంపల్లి గ్రామ సబ్స్టేషన్ లో మండలంలోని ప్రజా ప్రతినిధులు,రైతులకు విద్యుత్ పంపిణీ వ్యవస్థ , సబ్ స్టేషన్ యొక్క



పనితీరు, సోలార్ విద్యుత్తు, విద్యుత్ ప్రమాదాలు జరిగే విధానము,వాటి నియంత్రణ గురించి ఏఈ రాచమల్ల సత్యనారాయణ అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ భద్రతా సూచనలు పాటించాలని,విద్యుత్ అధికారుల సేవలు పొందాలని కోరారు. విద్యుత్ సమస్యల పట్ల రైతులు సొంతగా మరమ్మతులు చేపట్టవద్దని సూచించారు. ఎటువంటి విద్యుత్ సమస్యల కైనా 1912 టోల్ ఫ్రీ నంబర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్,వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, సహకార సంఘాల చైర్మన్లు నాగిశెట్టి రాజయ్య, రొంటాల లక్ష్మారెడ్డి, గంగుల రామ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి,సర్పంచులు బుర్ర శ్రీధర్ గౌడ్, పోచంపల్లి సర్పంచ్ అంబటి స్వామి, నాయకులు రేమిడి శ్రీనివాసరెడ్డి, వరహాల చారి, జీడి శ్యాంసుందర్, గుడాల మహేందర్ గౌడ్, కనకం అశోక్, ఎండి ముస్తఫా, బందెల మహేందర్, తోట శ్రీనివాస్, సహదేవ్, వెల్ది లైన్మెన్ సావనపల్లి రాజయ్య, లైన్ ఇన్స్పెక్టర్ బాలరాజ్, విద్యుత్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు పక్కన గుంతలు తీసి వదిలేసిన వైనం

గ్రామపంచాయతీ కార్యదర్శి నిరక్ష్యం

తప్పిన పెను ప్రమాదం

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:

మూడు నెలల క్రితం రోడ్డు ప్రక్కన పైపులైన్ వేయడం కోసం గుంతలు తీసి వదిలేయడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కోనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామ పరిధిలో బోయినపల్లి కాలనీలో సీసీ రోడ్డు పక్కన తీసిన గుంతలు ప్రమాకరంగా మారాయి. మూడు నెలలు పైపు లైన్ వేయడం కోసం గుంతలు తీయించిన గ్రామపంచాయతీ కార్యదర్శి వాటిని ఇప్పటివరకు పూడ్చలేదు. దీంతో గుంతలపై కలుపు మొక్కలు పెరుగగా, అటుగా కాలనీకి వెళ్లే చిన్నారులు, రైతులు చూసుకోకుండా రోడ్డు దిగడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆదివారం బుర రాజయ్య అనే రైతు తన ఎద్దుల బండిని తోలుకువెళుతున్న క్రమంలో ఆకస్మాత్తుగా రోడ్డు దిగడంతో బండి బోల్తా పడింది. ఈప్రమాదంలో ఎద్దుల బండి పూర్తి ధ్వంసం కాగా, రైతుకు గాయాలయ్యాయి. బోల్తా పడిన ప్రమాదంలో గాయాలతో బయటపడగా పెను ప్రమాదం తప్పింది. గ్రామపంచాయతీ కార్యదర్శి నిరక్ష్యం వలన ఇలాంటి ప్రమాదాలు తరుచూ జరుగుతున్నాయని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైన రోడ్డు ప్రక్కన గుంతలను పూడ్చి ప్రమాదాల బారినపడకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు...

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త



:శ్రీవాగ్దేవి,ఎస్డిఎ స్కూల్ ఆఫ్ మ్యూజిక్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి మహోత్సవం ఆచార్య అభివందనం వేడుకలను అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో కరీంనగర్ ఆదివారం నిర్వహించారు. గురువుల విశిష్టతను చాటుతూ ఈ కార్యక్రమం కొనసాగింది, ముందుగా మహర్షి వేద వ్యాసుల వారి చిత్రపటానికి, గురువులకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు 24వ వార్డు బీజేపీ కార్పొరేటర్ వొంటెల సత్యనారాయణ రెడ్డి, ఎస్వివిజెసి ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ,వంగల సంతోష్ రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రుల తర్వాత గురువుకే అత్యున్నత స్థానం ఉందన్నారు. సంస్కారం, క్రమశిక్షణ, కళలు, విద్యను నేర్పించే గురువులను గౌరవించడం సనాతన సంప్రదాయం అని పేర్కొన్నారు.

సమాజిక సేవతోనే సంఘం బలోపేతం

ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



గ్రేటర్ విద్యానగర్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంను ఆదివారం కరీంనగర్ లోని ఓ వేడుక మందిరంలో నిర్వహించారు. ఈ వేడుకకు మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గ అధ్యక్షుడు ఉప్పు తిరుపతి పటేల్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ పటేల్ తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఆయన ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం సర్వతోముఖాభివృద్ధికి, బలోపేతం కోసం నూతన కమిటీ సభ్యులు ఐక్యమత్యంతో అంకితభావంతో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆత్మహత్య కు పాల్పడబోయిన వ్యక్తి ప్రాణాలు కాపాడిన ఎస్సై.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోనెల నరేష్ అనున తడు ఆదివారం సాయంత్రం ఐదు గంటల ఇంటి నుండి వెళ్లిపోయి ఒక గంట తర్వాత భార్యకు ఫోన్ చేసి నేను ఆత్మ హత్య చేసుకొని చనిపోతానని స్విచ్ ఆఫ్ చేశాడు.ఇట్టి విషయాన్ని ఆగ్రా మ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి కి తెలుపగా ,ఆయన చొరవ తీసుకుని ఫోన్ ద్వారా స్థానిక ఎస్సై ఆవుల తిరుపతి ద్వారా జరిగిన విషయాన్ని తెలిజేయగ,తక్షణమే సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా అడ్రెస్ గుర్తించగా కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకొని వచ్చారు.ఒక ప్రాణాన్ని కాపాడిన ఎస్సై ఆవుల తిరుపతి,మేకల ఎల్లారెడ్డి లకు నరేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

కరీంనగర్ వార్త

రాజేందర్ రెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి పరామర్శ

పిల్లల చదువు, భార్యకు ప్రభుత్వ ఉద్యోగ కల్పనకు హామీ

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన బేతెల్లి రాజేందర్ రెడ్డి కుటుంబాన్ని ఆదివారం మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్య



నారాయణ పరామర్శించారు.ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే, ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.రాజేందర్ రెడ్డి పిల్లల చదువు బాధ్యతను తాను తీసుకుంటానని ఎమ్మెల్యే ప్రకటించారు. అలాగే ఆయన సతీమణికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించే అంశంపై సాధ్యా సాధ్యాలను పరిశీలించి, ప్రభుత్వంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించిన ఎమ్మెల్యే, అవసరమైన సహాయ సహకారాల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు ఉన్నారు.

జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో డిల్లీ డిఫెన్స్ విద్యార్థులు సత్తా చాటారు...

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పతకాలతో ఢిల్లీ జూనియర్ కళాశాల, డిఫెన్స్ అకాడమీ విద్యార్థులుసత్తా చాటారని ఒక ప్రకటనలో ఆదివారం యాజమాన్యం పేర్కొన్నారు...జిల్లా స్థాయి 12వ తెలంగాణ రాష్ట్ర యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ అండర్18 బాలుర, బాలికల పోటీల్లో పాల్గొనిన విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారనీ తెలిపారు. ఈ పోటీల్లో మొత్తం 11 పతకాలను (9 పతకాలు బాలికల విభాగంలో 2 పతకాలు బాలుర విభాగంలో) గెలుచుకుని కళాశాలకు,జిల్లాకు గొప్ప పేరు తెచ్చారన్నారు.ఎస్కె. సిమ్రాన్ జెవెలిన్ త్రో లో మొదటి స్థానం,లాంగ్ జంప్ లో మూడో స్థానం దక్కించుకున్నారనీ తెలిపారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన క్రీడాకారులను, విద్యార్థులను కళాశాల చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి, కోచ్ లు ప్రత్యేకంగా అభినందించారు. కఠినమైన శ్రమ, పట్టుదలతో క్రీడాకారులు సాధించిన ఈ విజయం ఇతరులకు స్ఫూర్తిదాయకమని కళాశాల చైర్మన్ కొనియాడారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే ప్రతిభను కనబరిచి మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.



జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి..

జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న జైల్ భరో.. కార్యక్రమం కరపత్రాన్ని ఆదివారం సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ఆవిష్కరించి, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు డిస్కమను రద్దు చేయాలి, నాలుగు లేబర్ కోడ్లను వీబి గ్రామ్ జి, చట్టాలు రద్దు చేయాలని, విదేశాలతో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలని, ప్రధాన డిమాండ్లతో దేశ వ్యాప్తపిలుపులో భాగంగా ఆగస్టు 10వ తేదీన జైలు బరో కార్యక్రమాన్ని సిఐటీయు, రైతు, వ్యాకాస, జిల్లా కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు, ఈ కార్యక్రమానికి కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశభక్తి ముసుగులో, దేశాన్ని మొత్తం ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు ధారా దత్తం చేస్తుందని, స్వదేశీ ముసుగులో విదేశాలతో అమెరికా, బ్రిటన్, యూనియన్ న్యూజిలాండ్ లాంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని దీనివలన భారత వ్యవసాయ రంగంలోకి 32 దేశాల నుండి దిగుమతులను ప్రోత్సహించిందని దీనివల్ల భారత దేశంలోని రైతాంగం మొత్తం నష్టపోయే ప్రమాదం ఉందని ఈ స్వేచ్ఛ వాణిజ్యా ఒప్పందలను, ఉపసంహరించుకోవాలని, అలాగే ఇప్పటికే కార్మిక వర్గం కు నష్టం చేసి కార్మికులను కట్టు బానిసలుగా చేసి పని గంటల పెంపుతో గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా సవరించి మరోపక్క కార్మిక వర్గానికి నష్టం చేస్తున్న ఈ నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, వ్యవసాయ కూలీలకు పేరుకు మాత్రం 25రోజుల పని దినాలు పెంచినట్లు ప్రకటిస్తున్న, గతంలో కంటే కేంద్రం ఇచ్చే నిధుల తగ్గించి అలాగే 40 శాతం వాటాలను రాష్ట్ర ప్రభుత్వాలపైన నెట్టివేసి క్రమక్రమంగా ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసే విధంగా కుట్రలు పన్నుతుందని కొప్పుల శంకర్ ఆరోపించారు. దీనిలో భాగంగానే విస్తృతంగా గ్రామస్థాయిలో కరపత్ర పంపిణీ ద్వారా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, రైతులకు కార్మికులకు, వ్యవసాయ కూలీలకు అన్యాయాము చేస్తూ కొద్ది మంది పెట్టుబడిదారులకు మేలు చేసే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా అనుకూల విధానాలను చేపట్టాలని లేనట్లయితే పెద్ద ఎత్తున రానున్న రోజులలో అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసి, పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జక్కుల రమేష్ యాదవ్, సీఐటీయూ మండల నాయకులు కన్నం సదానందం, గడ్డం శోభన్, ఇల్లందుల సమ్మయ్య, పోచయ్య, కిరణ్, సంతోష్, రమేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



వరంగల్ జాతీయ కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేయాలి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

సెప్టెంబర్ 9న వరంగల్ లో జరగనున్న జాతీయ కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మంద రాజు మాదిగ అన్నారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లోని ఈటల కాంప్లెక్స్‌లో గల పార్టీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం జరిగింది. హుజూరాబాద్ మండల ఇంచార్జీ ఎర్ర ఆదిత్య మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మంద రాజు మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంద రాజు మాదిగ మీడియాతో మాట్లాడుతూ... హుజూరాబాద్ మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన గ్రామ, మండల కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని నాయకులకు సూచించారు. గ్రామగ్రామాన జెండా గద్దెల నిర్మాణాలను వేగవంతం చేయాలని కోరారు. అలాగే సెప్టెంబర్ 9న వరంగల్‌లో జరగనున్న ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యవర్గ సమావేశాలకు ప్రతి ఒక్కరూ తరలివచ్చి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం మాదిగ, రాష్ట్ర నాయకులు మారపల్లి శ్రీనివాస్ మాదిగ, జిల్లా నాయకులు తునికి వసంత్ మాదిగ, దేవునూరి రవీందర్ మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు తడకమళ్ళ శేఖర్ మాదిగ, మొలుగూరి నాగేష్ మాదిగ, తాడురి సంపత్ మాదిగ, బొడ్డు నగేష్ మాదిగ, శనిగరపు దిలీప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడు అండగా ఉంటా..

ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

సమాజంలోని మంచి, చెడులను ప్రజలకు, పాలకులకు మధ్యలో వారదిగా, సారదిగా ఉంటూ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉంటూ నాల్గోవ మూలస్తంబంగా విరాజిల్లుతున్న పాత్రికేయ వృత్తిని అందరూ కాపాడాలని జర్నలిస్టుల సంక్షేమానికి అండగా నిలిచి, వారికి తనవంతుగా అండగా ఉంటానని కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అభయం ఇచ్చారు. ఆదివారం హుజూరాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యూజె) కరీంనగర్ జిల్లా శాఖ కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, ఐజెయు జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్, జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్, కార్యదర్శి చంద్రశేఖర్‌లు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గంలో ఐదు మండలాల జర్నలిస్టుల కోసం తాను నిరంతరం కృషి చేస్తున్నానని, తన పరిధిలో కావల్సిన పనిని జర్నలిస్టుల కోసం అండగా ఉంటూ, ఎప్పటికప్పుడు సేవలు అందిస్తున్నానన్నారు. హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో జర్నలిస్టుల కోసం తన వంతుగా ఇప్పటికి కొంతమేరకు నివేశ స్థలాలు అందజేసామని, ఇంక మిగిలిన వారికి అందజేయడం జరుగుతుందన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తనతో పాటు మీడియా మిత్రులు తమ వంతుగా కృషి చేస్తున్నారని, ఆయన విలేకరులను అభినందించారు. ప్రస్తుతం తాము అధికార పార్టీలో లేకున్న స్థానిక విలేకరుల కోసం వారికి అవసరమైన సేవలు అందిస్తున్నామన్నారు. తాము చేసే పనులలో మంచిని, చెడును సహృదయంతో ప్రజాస్వామ్య పద్ధతిలో అందించాలని తాము కోరుకున్నట్లు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో ఐజెయు జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తాను శాఖపరంగా వచ్చే ఇబ్బందులపై పొరాటం చేయడమే కాకుండా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు, నివేశ స్థలాల కోసం ఇతర అంశాలపై న్యాయపరమైన పొరాటాలు నాటి నుండి నేటి వరకు చేయడం జరుగుతుందన్నారు. జర్నలిస్టులు ఎప్పుడు తమ వృత్తి బాధ్యతను మర్చిపోవద్దని, నియమ, నిబంధనలకు కట్టుబడి ప్రజలకు, పాలక ప్రభుత్వాలకు అందించవల్సిన సమాచారాన్ని నిర్భయంగా అందించాలని ఆయన కోరారు. నిరాశ, నిస్పృహలతో వృత్తి ధర్మాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, అంటించవల్సిన చోట కొరడ జూలిపించాలని, ప్రజల పక్షంగా పాత్రికేయ వృత్తిని కొనసాగించాలని నగునూరి శేఖర్ మీడియా మిత్రులకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కాయితపు రాములు, జమ్మికుంట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నర్సిని శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్, యండి సుకూర్, భరణి కుమార్, కొండాల్‌రెడ్డి, తిరుపతి, శైలేందర్, సంపత్‌కుమార్, ఈసి కార్యవర్గ సభ్యులు సత్యరాజ్, మామిడి రవీందర్, ఆంజనేయస్వామి, కొరం సుధాకర్ రెడ్డి, కొండాల్ రెడ్డిలతో పాటు పలువురు జర్నలిస్టు సోదరులు, జిల్లా నేతలు పాల్గొన్నారు.





అనాథ పిల్లలకు టవల్స్ పండ్లు పంపిణీ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాథ ఆశ్రయం పిల్లలకుపెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన



సకినాల మహేష్ చంద్ర సంపత్సరీకం సందర్భంగా ఆయజ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులు టవల్స్ ,పండ్లు పంపిణీ చేశారు.వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని ఆ దేవుడు వారికి ఆశీస్సులు ఇవ్వాలని వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కుటుంబ సభ్యులు సకినాలకు కృష్ణ సంధ్య ప్రదీప్ ప్రణీత కలిసి అనాథ పిల్లలకు టవల్స్ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పందన అనాథ ఆశ్రమం నిర్వాహకుడు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

మహిళా పై దాడి చేసి గాయపరచిన ముగ్గురు పై కేసు నమోదు.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము కోర్కల్ గ్రామానికి చెందిన ఓ మహిళ ను భూవివాద ములో అదే గ్రామానికి చెందిన కర్ర గణపతి రెడ్డి,కర్ర రాంగోపాల్ రెడ్డి,ఓ మైనర్ బాలుడు ఆ మహిళను తీవ్రంగా దాడి చేసి,తీవ్ర ఇబ్బందులకు గురి చేసినందున బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై ఆవుల తిరుపతి ఆదివారం తెలిపారు.

గాలి వీస్తే గుండె ఆగిపోతుంది..

వర్షం వస్తే రాత్రంతా నిద్రే ఉండదు!

గూడు కోసం గుత్తి విజయ కుటుంబం కన్నీటి నిరీక్షణ

పూరిగుడిసెలో నరకయాతన...

ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపులు

యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త :

ప్రతి మనిషికి తలదాచుకునేందుకు ఓ సురక్షి తమైన ఇల్లు ఉండాలని ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది మందికి గృహాలు మంజూరు చేస్తోంది. అయినప్పటికీ, ఇంకా కొన్ని కుటుంబాలు కనీసం గాలి, వాన నుంచి రక్షణ కల్పించే ఓ పక్కా ఇల్లు కోసం ఎదురుచూస్తూనే ఉన్నాయి. అలాంటి దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్న కుటుంబమే యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం అనాజిపురం గ్రామానికి చెందిన గుత్తి విజయ కుటుంబం.తీవ్ర పేదరికంతో జీవనం సాగిస్తున్న ఈ కుటుంబానికి రోజువారీ కూలి పనులే జీవనాధారం. పని దొరికితేనే పొట్ట నిండే పరిస్థితి. ఒకరోజు పని లేకపోతే ఆ రోజు కుటుంబ సభ్యులకు భోజనం కూడా కష్టంగా మారుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో సొంతంగా పక్కా ఇల్లు నిర్మించుకోవడం వారి స్థోమతకు చాలా దూరంగా ఉంది.ప్రస్తుతం కుటుంబం నివసిస్తున్న పూరిగుడిసె పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. వెదురు కర్రలు, పాత టార్పాలిన్‌లు, ప్లాస్టిక్ షీట్లు, తాటి ఆకులతో ఏర్పాటు చేసిన ఆ గుడిసె ఎప్పుడు కూలిపోతుందోనన్న భయం కుటుంబ సభ్యులను వెంటాడుతోంది. కొద్దిగా గాలి బలంగా వీచినా గుడిసె మొత్తం కంపిస్తుంటే, వర్షం పడిన ప్రతిసారి పైకప్పు నుంచి నీరు కారి ఇంట్లోనే పాత్రలు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.వర్షాకాలం వస్తే రాత్రంతా నిద్ర లేకుండా గడపాల్సి వస్తోందని గుత్తి విజయ కన్నీటి పర్యంతమవుతున్నారు. పిల్లలను ఒక మూలకు కూర్చోబెట్టి, తడవకుండా కాపాడుకోవడమే పెద్ద సవాలుగా మారిందని ఆమె చెబుతున్నారు.

సింగరేణి పరిరక్షణకు ఉద్యమమే మార్గం

ప్రభుత్వాలపై కేంద్ర కమిటీ ధ్వజం
బొగ్గు బ్లాకులన్నీ సింగరేణికే కేటాయించాలని డిమాండ్
సెప్టెంబర్ 9 నుంచి గనుల వద్ద గేట్ మీటింగ్‌లకు నిర్ణయం
కాజిపల్లిలో కేంద్ర కమిటీ కీలక తీర్మానాలు: టీబీజీకేఎస్

గోదావరిఖని, ప్రభాతవార్త:





సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కేంద్ర కమిటీ నిర్ణయించింది. కాజిపల్లిలోని శ్రీమయి హాల్లో ఆదివారం జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన పలు కీలక తీర్మానాలు ఆమోదించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి కార్మికుల ప్రయోజనాలను పూర్తిగా విస్మరించాయని సమావేశం ఆరోపించింది. కాంట్రాక్టు పనుల్లో అధిక రేట్లు మంజూరు చేస్తూ కమిషన్లకు ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించింది. సైట్ విజిట్‌ల పేరిట జరిగిన ఖర్చులు, ఎక్స్‌ప్లోజివ్ టెండర్లు, ఓబీ కాంట్రాక్టులు, 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టు, లోకల్ సోలార్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలుమార్లు విజ్ఞప్తి చేసినా స్పందన లేదని పేర్కొంది.కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు రెండు, మూడు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని ప్రకటించి అమలు చేయలేదని సమావేశం విమర్శించింది. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని, మారుపేర్ల సమస్యలు, విజిలెన్స్ కేసులు, క్రమశిక్షణ పేరిట ఇంక్రిమెంట్లు నిలిపివేయడం, ఉద్యోగాల నుంచి తొలగింపులు వంటి చర్యలను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేసింది. అలాగే గనుల్లో సేఫ్టీ పరికరాలు, డ్రిల్ బిట్స్, డ్రిల్ రాడ్స్, మందులు, ఆయిల్స్, లూబ్రికెంట్ల కొరతను వెంటనే తీర్చాలని, హెచ్ఈఎంఎం కొనుగోళ్లను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లే ప్రయత్నాలను నిలిపివేయాలని డిమాండ్ చేసింది.గోదావరి పరివాహక ప్రాంతంలోని బొగ్గు బ్లాకులన్నీ సింగరేణికే కేటాయించాలని, తాడిచర్ల, కోయగూడెం3, సత్తుపల్లి3 బ్లాకులకు సంబంధించిన కోర్టు కేసులను పరిష్కరించి సంస్థకు అప్పగించాలని సమావేశం కోరింది. మణుగూరు డీప్ సైడ్ బ్లాక్, శ్రావణపల్లి కేకే6 గనులను నామినేషన్ విధానంలో సింగరేణికే కేటాయించాలని, గోలేటి ఓసీ, మందమర్రి ఓసీ, కేకే ఓసీ, పూసపల్లి ఓసీ, మణుగూరు ఎక్స్‌టెన్షన్ ఓసీలకు పర్యావరణ, అటవీ అనుమతులు మంజూరు చేసి సుమారు 10 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసింది. సెప్టెంబర్ 9 నుంచి అన్ని గనుల వద్ద గేట్ మీటింగ్‌లు నిర్వహించి కార్మికులను చైతన్యపరుస్తామని, అవసరమైతే ఢిల్లీలో కూడా ఉద్యమం చేపడతామని సమావేశం ప్రకటించింది.సమావేశంలో ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, మంగీలాల్, ప్రభాకర్ రెడ్డి, బడికల సంపత్, చెల్పూరి సతీష్, సదానందం, వడ్డేపల్లి శంకర్, ఐలి శ్రీనివాస్, మలరాజు శ్రీనివాసరావు, మేడిపల్లి సంపత్, బడితల సమ్మయ్య, గడప రాజయ్య, నాగలి వెంకటేశ్వర్లు, జాఫర్ హుస్సేన్, ఓ రాజశేఖర్, జావిద్ భాష, పొలాడి శ్రీనివాసరావు, ఐ సత్యం, ఇందూరు సత్యనారాయణ, ప్రవీణ్ కుమార్, చిలకలపల్లి శ్రీనివాస్, రాజేశం, బేతి చంద్రయ్య, శ్రీనివాసరెడ్డితో పాటు అన్ని ఏరియాలకు చెందిన కేంద్ర కమిటీ నాయకులు పాల్గొన్నారు.

యాదవ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేద్దాం

అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు
మేకల మల్లేశం యాదవ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

యాదవ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేద్దాం అని అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్ పిలుపునిచ్చారు. యాదవ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించనున్న యాదవ విద్యార్థి వసతి గృహ భవన నిర్మాణానికి నిధుల సమీకరణ కోసం చేపట్టున్న యాత్రకు సంబంధించి కీలక సమావేశం ఈ నెల ఆగస్టు 4 (మంగళవారం) సాయంత్రం 5 గంటలకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లోని యాదవ చారిటబుల్ ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్, అఖిల భారత యాదవ మహాసభ సంయుక్త ఆధ్వర్యంలో జరగనున్న ఈ సమావేశంలో నిధుల సమీకరణ యాత్ర నిర్వహణ, కార్యాచరణ ప్రణాళిక, నిధుల సేకరణ విధానం, మండలాలు, గ్రామాల వారీగా బాధ్యతల కేటాయింపు, ప్రచార కార్యక్రమాలు, ప్రజల భాగస్వామ్యం తదితర కీలక అంశాలపై సమగ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న యాదవ సంఘాల నాయకులు, అఖిల భారత యాదవ మహాసభ పదాధికారులు, యాదవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, యువజన, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, యాదవ సమాజ ప్రముఖులు తప్పనిసరిగా సమావేశానికి హాజరై తమ విలువైన సూచనలు అందించి నిధుల సమీకరణ యాత్రను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేణి రాజేందర్ యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సలేంద్ర రాములు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్ సంయుక్తంగా ఈ ప్రకటన విడుదల చేశారు.

అంకితభావంతో విధులు నిర్వహించిన వెంటపల్లి
-జిల్లా ఖజానాశాఖ అధికారి సత్యనారాయణకు ఘనంగా వీడ్కోలు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



అంకితభావంతో విధులు నిర్వహించిన జిల్లా ఖజానాశాఖ అధికారి వెంటపల్లి సత్యనారాయణకు ఆదివారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జ్ అధనపు కలెక్టర్ పురుషోత్తం, టిజివో రాష్ట్ర అధ్యక్షులు ఎలూరి శ్రీనివాస్‌లు పాల్గొని పాల్గొని మాట్లాడారు. ఉద్యోగిత్య అంకితభావంతో పనిచేసేవారని వారు ఎక్కడ పనిచేసినా అక్కడ ఖాజానాశాఖకు వన్నెతెచ్చే విధంగా విధులు నిర్వహించేవారని కొనియాడారు. ఈ తరహా అధికారి మరికొన్నాళ్లు ఉద్యోగంలో సేవ చేసే అవకాశం ఉంటే బాగుండని వారి సేవలు మరికొంతమందికి ఉపయోగపడేవని వారు ఆకాంక్షించారు.విశ్రాంత ఉద్యోగి సత్యనారాయణ మాట్లాడుతూ..నేను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుత అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం మండలం కందుల పాలెం గ్రామంలో వెంటపల్లి రెడ్డమ్మ-భాను మూర్తి దంపతులకు తేది 20-07-1965న జన్మించానని విద్యలో ఎమ్.ఏ(చరిత్ర), పూర్తిచేసి ఉపాధ్యాయ శిక్షణ కూడా పొందినట్లు తెలిపారు. ఎలాగైనా ప్రభుత్వ కొలువు సాధించాలనే పట్టుదలతో సంకల్పంతో ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువులో చేరారు. 1995 జూన్ నుండి 1996 నవంబర్ వరకు ముమ్మిడివరంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఏపిపిఎస్‌సి గ్రూప్-2 పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి ఖమ్మం జిల్లా ఖజానా శాఖలో సీనియర్ ఆడిటర్ మొదటగా ఉద్యోగంలో చేరినట్లు తెలిపారు. ఖజానా శాఖ ప్రయాణంలో అత్యుత్తమమైన ఖమ్మం జిల్లా ఖజానా శాఖ ఉప సంచాలకులుగా విధులు నిర్వర్తించి మహబూబాబాద్ జిల్లాలో జిల్లా ఖజానా అధికారిగా పదవీ విరమణ చేసినట్లు తెలిపారు.వృత్తి పరంగా ఖజానా శాఖ అధికారిగా పనిచేస్తూనే ప్రవృత్తి పరంగా తన కళా వ్యాసంగాలైన చిత్ర కళా సృజన, సాహితీ శిల్ప రచనల తో పాటు చిత్ర కళా విమర్శలలో సైతం నిరంతర విద్యార్థిగా కృషి చేస్తూ ఎన్నో స్ఫూర్తి దాయకమైన చిత్రాలు, రచనలను సృష్టించానన్నారు. వ్యంగ్య చిత్రకళలో సైతం రానిస్తూ ఎన్నో కార్టున్లు గీశానని, చిత్ర కళా రచయితగా కూడా రాణిస్తూ సాహితీ ప్రపంచంలో తనకంటూ చెరగని ముద్ర వేసుకున్నానన్నారు.2026 రిపబ్లిక్ డే సందర్భంగా నాటి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ (శ్రీ అద్వైత్ కుమార్ సింగ్ గారిచే ప్రశంసా పత్రం అందుకున్నట్లు తెలిపారు. నార్వే దేశపు ప్రఖ్యాత కళ సంస్థ టూన్స్ మాగ్ ఏడాదికి ఒకరికి మాత్రమే ఇచ్చే వరల్డ్ బెస్ట్ కార్టూనిస్ట్ అవార్డును 2020 సంవత్సరంలో గెలుచుకుని ప్రపంచ స్థాయిలో సత్తా చాటినట్లు తెలిపారు.



ఆశ్రమ చిన్నారులతో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు
తబితా ఆశ్రమంలో కేక్ కట్ చేసి సందడి
చిన్నారులతో మమేకమైన సామాజిక సేవా సంస్థ ప్రతినిధులు
ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచన

గోదావరిఖని,ప్రభాతవార్త:



ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా రామగుండంలోని తబితా ఆశ్రమంలో ఆదివారం ఆత్మీయ వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఖిఫైట్ ఫర్ బెటర్ సొసైటీఖి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆశ్రమ చిన్నారులతో కలిసి అతిథులు కేక్ కట్ చేసి మిత్రుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమానికి సంస్థ అధ్యక్షుడు మద్దెల దినేష్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల ప్రేమకు దూరమైన చిన్నారులను ఆశ్రమ నిర్వాహకుడు వీరేంద్ర నాయక్ సొంత పిల్లల్లా ఆదరిస్తూ, వారి విద్యాభ్యాసం, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమన్నారు.వేడుకల్లో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తొడుపునూరి రమేష్ కుమార్, ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు ఎం.ఏ. గౌస్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వై. లెనిన్ పాల్గొని చిన్నారులతో మమేకమయ్యారు. వారికి ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు తెలియజేసి, సమాజంలో ప్రతి ఒక్కరూ స్నేహభావం, మానవతా దృక్పథంతో ముందుకసాగాలని ఆకాంక్షించారు.అనంతరం ఆశ్రమ చిన్నారులు పాటలు, ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేశారు. చిన్నారుల ఉత్సాహం, అతిథుల ఆప్యాయతల మధ్య కార్యక్రమం ఆనందోత్సాహాలతో ముగిసింది.

జిల్లా స్థాయిలో సత్తా చాటిన
కనగర్తి విద్యార్థులు
-రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపిక

ఓదెల,ప్రభాతవార్త:

ఎన్టీపీసీ జ్యోతినగర్ వేదికగా నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ టోర్నమెంట్‌లో ఓదెల మండలంలోని దాసరి పద్మ హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనగర్తి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో పతకాలు సాధించారు. ఈ విజయంతో ఆగస్టు 7న హన్మకొండలోని జేఎన్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించారు.పతక విజేతలు యు14 బాలుర జావెలిన్ త్రో లో గోల్డ్ – ఒళ్ళాల దుర్గాప్రసాద్, సిల్వర్ – తూడి సిద్ధి వినాయక్, బ్రాంజ్ – కలవేణి చరణ్‌యు14 బాలికల జావెలిన్ త్రోలో సిల్వర్ – పెండెం మహీదా,బ్రాంజ్ – దామ జయశ్రీ,యు16 బాలుర జావెలిన్ త్రోలో గోల్డ్ – ఒళ్ళే అక్షయ్ కార్తి, యు 18 బాలుర జావెలిన్ త్రోలోగోల్డ్ – సైండ్ల శివమణి,యు12 స్టాండింగ్ బ్రాడ్ జంప్ సిల్వర్ – పెర్క రోషన్‌పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఓదెల మండల విద్యాశాఖ అధికారి వై. రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



భూపాలపల్లి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

రిఫరల్ సెంటర్‌గా మారిన జిల్లా జనరల్ ఆసుపత్రి

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వంపై ఆగ్రహం

భూపాలపల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో రోగులకు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమస్యల నిలయంగా మారిందని, అత్యవసర వైద్య సేవలు అందించాల్సిన ఆసుపత్రిని ప్రభుత్వం కేవలం ఒక రిఫరల్ సెంటర్‌గా మార్చేసిందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆసుపత్రిలోని అస్తవ్యస్త పరిస్థితులపై పత్రికల్లో వస్తున్న కథనాలు, రోగుల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఆదివారం ఆయన ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆసుపత్రిలో తాగునీటి ఎద్దడి, అపరిశుభ్రమైన వాతావరణం, మోలిక వసతుల లేమితో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రులు ఈటల రాజేందర్, హరీష్ రావులతో కలిసి క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ, కరోనా వంటి కష్టకాలంలోనూ నాణ్యమైన వైద్యం అందించి ప్రజల్లో నమ్మకం కలిగించామని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో చిన్న సమస్య వచ్చినా వేరే ఆసుపత్రులకు రిఫర్ చేస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ఆసుపత్రిలో ప్రధాన సమస్యలు అయిన తాగునీటి కష్టాలు గత ఐదు రోజులుగా ఆసుపత్రిలో తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో రోగులు, వారి బంధువులు బయటి నుంచి నీటి బాటిళ్లు కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పనిచేయని ఎంఆర్ఐ స్కాన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో కూర్చుని ఘనంగా ప్రారంభించి నెల రోజులు గడుస్తున్నా, సంబంధిత రేడియాలజిస్ట్ వైద్యులు లేక సేవలు నిలిచిపోయాయి. పరిశుభ్రత లోపం మరుగుదొడ్లు తీవ్రంగా అపరిశుభ్రంగా ఉన్నాయని, కొన్నింటికి తాళాలు వేసి ఉంచారని మండిపడ్డారు. ఆసుపత్రి ఆవరణలో కండోమ్స్ దర్శనమివ్వడం, నిరుపయోగంగా పడి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ భద్రతా లోపాలకు అద్దం పడుతున్నాయని నిరసన తెలిపారు. ఆదివారం వైద్యుల గైర్హాజరు సెలవు రోజుల్లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందకపోతే అత్యవసర పరిస్థితుల్లో వచ్చే పేద రోగుల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. సమీపంలోనే జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కార్యాలయం ఉన్నా, స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లాకు చెందిన మంత్రి శ్రీధర్ బాబు ఉన్నప్పటికీ ఆసుపత్రి దుస్థితిపై స్పందించకపోవడం శోచనీయమన్నారు. రాజకీయాల కంటే ప్రజల ప్రాణాలు చాలా విలువైనవని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆక్సిజన్ ప్లాంట్ సమస్యతో పాటు తాగునీరు, పరిశుభ్రత, కావలసినంత మంది వైద్యులు, సిబ్బంది, మందులను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెంటనే ఈ ఆసుపత్రిని తనిఖీ చేసి, వైద్య సేవలను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు.

సింగరేణికి శిఖండిగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం

భూపాలపల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త

మణుగూరు పీకే ఓసి డీప్ ప్రాజెక్టును సింగరేణికి దక్కకుండా జెన్కో ద్వారా టెండర్ల ప్రక్రియ చేపట్టడం వల్ల సింగరేణి సంస్థ ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతింటాయని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణికి చెందిన బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలని కార్మికులు, కార్మిక సంఘాలు, సింగరేణి యాజమాన్యం కోరుతున్నప్పటికీ, జెన్కోను పోటీలో నిలిపి టెండర్ల ప్రక్రియ నిర్వహించడం ద్వారా తాడిచర్ల-1 తరహాలో కాంట్రాక్టర్లకు అవకాశం కల్పించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మణుగూరు పీకే ఓసి డీప్ ప్రాజెక్టు సింగరేణికి దక్కితే మణుగూరు ప్రాంతానికి మరో 35 సంవత్సరాలపాటు ఉపాధి, ఉత్పత్తి, అభివృద్ధికి భరోసా ఉంటుందని, అందువల్ల అన్ని కార్మిక సంఘాలు తమ జెండాలు, రాజకీయ భేదాలు పక్కనపెట్టి సింగరేణి భవిష్యత్తు కోసం ఐక్యంగా పోరాడాలని బి ఎం ఎస్ పిలుపునిస్తోంది. సింగరేణిని కాపాడుకుందాం.. కార్మికుల భవిష్యత్తును రక్షించుకుందాం..సింగరేణి ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని మేము భావిస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా తమ గళాన్ని వినిపించి మణుగూరు పీకే ఓసి డీప్ ప్రాజెక్టును సింగరేణికి సాధించుకోవాలని పిలుపునిస్తున్నాము.

పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించేలా ఘనంగా 'క్లే ఆర్ట్ మిర్రర్' వర్క్‌షాప్

జగిత్యాల అర్బన్ -ప్రభాతవార్త:



పిల్లల్లో మొబైల్ వాడకం (స్క్రీన్ టైమ్) తగ్గించి వారిలోని సృజనాత్మకతను, ఊహా శక్తిని వెలికితీసే ఉద్దేశంతో జగిత్యాల పట్టణంలో తొలిసారిగా నిర్వహించిన క్లే ఆర్ట్ మిర్రర్ వర్క్‌షాప్ అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో పూర్తయింది. పట్టణంలోని బాంబే షాపింగ్ మాల్ ఎదురుగా ఉన్న ఎస్.ఎస్ ఫైనాన్షియల్ సొల్యూషన్స్ ప్రాంగణంలో ఆగస్టు 1, 2 తేదీలలో (శని, ఆదివారాల్లో) ఈ శిక్షణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వర్క్‌షాప్‌లో 6 నుండి 15 సంవత్సరాల వయస్సు గల పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొని ఎంతో వేగంగా, చురుగ్గా తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో పిల్లలు నిరంతరం ఫోన్లకు పరిమితమవ్వడం వల్ల వారి ఏకాగ్రత, సృజనాత్మకత దెబ్బతింటోందన్నారు. ఫోన్ స్క్రీన్‌లకు దూరంగా ఉంటూ, విద్యార్థుల్లో ఏకాగ్రత, ఓర్పు, స్వయంగా వినూత్నంగా ఆలోచించే శక్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. వర్క్‌షాప్‌లో భాగస్వాములైన చిన్నారులు ఎంతో ఉత్సాహంతో, అతి తక్కువ సమయంలోనే ఎంతో వేగంగా వర్క్ నేర్చుకుని తమ చేతులతో అందమైన క్లే ఆర్ట్ అద్దాలను (ద్ద్విు త్ప్మి ల్ప్పిుబ్బు) తయారు చేసి భేష్ అనిపించుకున్నారు. స్వయంగా తయారు చేసిన ఆర్ట్ ప్రతులను చూసి పిల్లలు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ నిర్వాహకులు, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అమృత అశోక్ కురుమ

భూపాలపల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రనికి చెందిన అమృత అశోక్ కురుమను కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నుకున్నట్టు రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ ప్రకటించారు. అశోక్ కురుమ గత 6సంలుగా కేవైసీఎస్ లో వివిధ హోదాలో ఉంటూ... కురుమల ఐక్యత కోసం కృషి చేస్తూ... రాష్ట్ర వ్యాప్తంగా కేవైసీఎస్ నిర్మాణం కోసం చాలా పని చేసారు. రాష్ట్ర కమిటీలో వివిధ బాధ్యతలలో అయన చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినట్లు కుండే వేంకటేష్ కురుమ అన్నారు. ఈ సందర్భంగా అశోక్ కురుమ మాట్లాడుతూ నాకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించడం కోసం కృషి చేస్తానని, కురుమల అభ్యున్నతికి వారి సంక్షేమానికి పాటుపడతానని, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

చేనేత సహకార సంఘం చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం

మొగుళ్లపల్లి, ఆగస్టు 02, ప్రభాత వార్త:

శ్రీ భక్త మార్కేండేయ పరపతి సంఘం మొగుళ్లపల్లి గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా ఎన్నికైనా చేనేత సహకార సంఘం చైర్మన్ ఎల్దండి చంద్రబోస్, డైరెక్టర్ దూడం శ్రీనివాస్ ను సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్కేండేయ పరపతి సంఘం అధ్యక్షుడు చిలుకమారి సదానందం మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని, కులానికి సేవచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరపతి సంఘం సభ్యులు కనుకుంట్ల రాజవీవారు. పెండెం రాజేందర్, వెంకట్, వీరన్న, నగేష్, సతీష్, రాజు, సదానందం, రమేష్, చంద్రమోళి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త

వృద్ధాశ్రమంలో అన్నదానం పండ్ల పంపిణీ

మల్యాల/ ప్రభాతవార్త



జగిత్యాల సమీపంలోని టీఆర్‌నగర్‌లో గల శ్రీ గాయత్రి విశ్వకర్మ అనాధ వృద్ధాశ్రమంలో ఆదివారం నూక పలికి చెందిన మారంపల్లి బూదవ్వ స్మారకార్థం ఆమె కుమారుడు మారంపల్లి చిన్న నరసయ్య వృద్ధులకు అన్నదానం నిర్వహించి అనంతరం పండ్ల పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రవీందర్, మునుగురి అజయ్, మారంపల్లి సుధాకర్ రాజయ్య పాల్గొన్నారు,

ఉప సర్పంచ్‌ని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

రామడుగు, ప్రభాత వార్త :



రామడుగు మండలం లోని గుండి గ్రామ ఉపసర్పంచ్ ఫిరోజ్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా విషయం తెలిసి ఆదివారం నాడు బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర రావు వారి నివాసనికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అయన వెంట పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, , మాజీ ఎంపీపీ తౌటు మురళీ, గుండి సర్పంచ్ గుమ్మడి మల్లేశం, చిప్పకుర్తి సర్పంచ్ గాదె మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రవీణ్, నాయకులు ఈ రెడ్డిమధుకర్ రెడ్డి, సోహైల్ తదితరులు ఉన్నారు.

అపురూప కలయిక పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చొప్పదండి, ప్రభాతవార్త:

అపురూప కలయికతో ఎన్నో ఏళ్ల నాటి బడిలో చదువుకున్న జ్ఞాపకాలను స్మరిస్తూఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ మేరకుచొప్పదండి గీత విద్యాలయం లో 199596 లో పదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం పెద్దాపూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అలాగే తమ బ్యాచ్ విద్యార్థిని బండి రాజేశ్వరి ఇటీవల డిప్యూటీ కలెక్టర్ గా నియామకం కావడంతో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుర్రం ఆనంద రెడ్డి, సిరిపురం ఆనందం, గౌడ వెంకటస్వామి, దండే రాజశేఖర్, ఓదెలు, పూర్వ విద్యార్థులు అను మల్ల రామచంద్రం, దండే కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి : మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త:



ఆటో కార్మికుల సమస్యలపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషిచేస్తానని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కంరాజు అన్నారు. వేములవాడలోని తిప్పాపూర్ బస్టాండ్ ఆటోస్టాండ్ వద్ద శనివారం ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన చేతుల మీదుగా కేక్ కట్‌చేయించి వేడుకలను ఘనంగా చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆటోకార్మికులతో తనకు ప్రత్యేకమైన ఆత్మీయ అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ ఆటోయూనియన్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్ కంటతడి పెట్టుకుంటూ తమ ఆవేదన వ్యక్త పరిచారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఎలక్ట్రికల్ ఆటోలు వేములవాడ కు వస్తే తమ బతుకులు రోడ్డున పడతాయని, ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి, ఎలక్ట్రికల్ ఆటోలను ఇక్కడ ఇవ్వకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి దేవునూరు శ్రీనివాస్, సిఐ వీరప్రసాద్, ఎంవిఐ వంశీధర్, ఎస్ఐ సముద్రాల రాజు, ఇతర ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు, కార్మికులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా

రుద్రంగి,ప్రభాతవార్త:

రుద్రంగి మండలం మానాల గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా కీలక అడుగు పడింది. జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ 8 లక్షల వ్యయంతో కోమటి చెరువు సమీపంలోని మంచినీటి బావి నుంచి గ్రామంలోని వాటర్ ట్యాంక్ వరకు నూతన పైప్‌లైన్ ఏర్పాటు పనులను గ్రామ సర్పంచ్ బుర్ర శంకర్, ఉప సర్పంచ్ దాసరి ఆశోక్, గ్రామ ప్రజాప్రతినిధులు,నాయకులు, గ్రామస్థులతో కలిసి ఘనంగా ప్రారంభించారు.గ్రామంలో గత కొంత కాలంగా తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పైప్‌లైన్ నిర్మాణానికి శ్రీకారంచుట్టినట్లు సర్పంచ్ తెలిపారు.



కోమటి చెరువు సమీపంలోని మంచినీటి బావి నుంచి నేరుగా గ్రామ వాటర్ ట్యాంక్ వరకు పైప్‌లైన్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రతి ఇంటికీ తగినంత స్వచ్ఛమైన తాగునీరు అందించే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. రూ. 8 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ పనులు పూర్తయిన అనంతరం గ్రామంలో తాగునీటి కొరతకు శాశ్వత పరిష్కారం లభించడం తో పాటు, వేసవి కాలంలో కూడా ప్రజలకు నిరంతరాయంగా మంచినీటి సరఫరా అందేలా చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచిం చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లక్కాకుల రమేష్,తుమ్ జలపతి, బాధనవేణి రాజారాం, జక్కు వంశీ, జక్కు లింగారెడ్డి, కొండ రాజేందర్, చెదలు నవీన్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమంతో జైల్ భరోను జయప్రదం చేయండి

సిపిఎం మండల కార్యదర్శి గురి జాలశ్రీధర్

బోయిన్‌పల్లి,(ప్రభాతవార్త)



బోయిన్‌పల్లి మండలంలోని దుండ్ర పల్లి గ్రామంలో ఈ నెల 10 వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం మండల కార్యదర్శి గురజాల శ్రీధర్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వం వామపక్షాల పోరాటం ఫలితంగా మహాత్మ జాతీయ ఉపాధి గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం చేశారని నేడు దాన్ని విబి రాంజీ అని మార్పు చేయడమే కాక ఉపాధి హామీ చట్టాన్ని 100 రోజుల పనిని ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందని తక్షణమే దానిని సిపిఎం ఎండగడుతుందని పేర్కొన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజుల పని కల్పించాలని రోజువారి వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుండ్ర పల్లి గ్రామం మహిళలు పాల్గొన్నారు.

చిరుత సంచారం..

బయందోళనలో కనగర్తి ప్రజలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలం కనగర్తి గ్రామ శివారులో చిరుత ఆనవాళ్లు కపించడంతో ఆందోళన చెందుతున్నారు. గ్రామానికి చెందిన గొర్ల కాపరులు కనగర్తినాగారం గ్రామాల మధ్య గొర్లను మేపడానికి తీసుకెళ్లారు. వారికి నెల్లిబండల ప్రాంతంతో చిరుత పాదముద్రలు కనిపించాయి. వర్షాకాలం కావడంతో నేల తడిగా ఉండడంతో వాటి పాదముద్రలు గుర్తించారు. అటువైపుగా వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని తోటి కాపరులకు, అటుగా వెళ్లే రైతులకు చెబుతున్నారు. చిరుత సంచారంతో గ్రామస్తులు భయందోళనకు గురవుతున్నారు.

మాజీ మంత్రిని కలిసిన పులి లక్ష్మీపతి గౌడ్

బోయిన్‌పల్లి,(ప్రభాతవార్త)



మాజీ సీనియర్ మంత్రి, తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గోడిశెల రాజేశం గౌడ్‌ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు.వారి నివాసంలో బోయిన్పల్లి మాజీ జెడ్పీటీసీ, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పులి లక్ష్మీపతి గౌడ్,శామీర్‌పేట్ మాజీ జెడ్పీటీసీ అనితలాలయ్య కులమాల లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి, ఇటీవల మోకాలి మార్పిడి శస్త్రచికిత్స పొందిన రాజేశంగౌడ్ గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాజేశం గౌడ్ వారి ఆప్యాయ పరామర్శకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మూలవాగుపై వంతెనకు మరమ్మతులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని వట్టిమల్ల, నిమ్మపల్లి గ్రామాల మధ్య మూలవాగులో ఉన్న



లోలెవల్ వంతెన ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో రైతులకు, గ్రామస్తులకు రాకపోకలు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈక్రమంలో సర్పంచ్ గుండా వేంకటేశ్ గౌడ్ ప్రత్యేక దృష్టిసారించి ధ్వంసమైన లోలెవల్ వంతెనపై మట్టిపోయించి చదును చేయించారు. గ్రామస్థులు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

వేములవాడ వార్త



బోయిన్ పల్లి లో ఘనంగా స్నేహితుల దినోత్సవం వేడుకలు



బోయిన్‌పల్లి,(ప్రభాతవార్త)

బోయిన్‌పల్లి మండల కేంద్రంలో స్నేహితుల దినోత్సవం వేడుకలు ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యం లో ఘనంగా జరిగాయి. మండలకేంద్రం లో ఒకరికిఒకరు స్వీట్ తినిపించుకుని వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆత్మీయ స్వచ్ఛందసంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ స్నేహితులదినోత్సవం అనేది చాలా గొప్ప మధుర స్మృతుల కు చిహ్నం అని గత కాలపు స్నేహసంబంధం ను గుర్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు కన్నం సాగర్, బిజెపి నాయకులు కిరణ్, దళితసంఘం నాయకులు అలువాల అంజయ్య,బీసీ రాజ్యాధికార సమితి నాయకులు తాళ్ళపల్లి గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపూర్ పంప్‌హౌస్ సందర్శించిన బోయిన్‌పల్లి బిఆర్ఎస్ నేతలు

బోయిన్‌పల్లి,(ప్రభాతవార్త)



బోయిన్‌పల్లి మండల బిఆర్ఎస్ నేతలు లక్ష్మీపూర్ పంప్‌హౌస్ ను సందర్శించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ నిర్మించిన గొప్ప ప్రాజెక్టు అని దాని ద్వారా తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసిలు కొనుకటి లచ్చిరెడ్డి,కత్తెరపాక ఉమా కొండయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ లెంకల సత్యనారాయణరెడ్డి, బిఆర్ఎస్ నేతలు గుంటి శంకర్,ముద్దం రవీందర్, కన్నం సాగర్, కరుణాకర్, శ్రీనివాస్, కమల్‌గౌడ్, మల్లారపూ చందు, మధు, తదితరులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ పదవి రేసులో వకులాభరణం శ్రీనివాస్

వేములవాడ రూరల్,ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ పరిధిలో పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) చైర్మన్ పదవి భర్తీపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.ఈ నేపథ్యంలో మాజీ కాంగ్రెస్ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్ పేరు చైర్మన్ పదవికి బలంగా వినిపిస్తోంది.పార్టీ కోసం ఆయన చేసిన సేవలు, రైతు సమస్యలపై చురుకైన పాత్ర, సహకార రంగంపై అవగాహన, స్థానిక నాయకులతో ఉన్న సమన్వయం తదితర అంశాలు ఆయనకు అనుకూలంగా మారాయని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. చైర్మన్ పదవికి ఆయన పేరే దాదాపు ఖరారైనట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం కొనసాగుతోంది.అయితే దీనిపై కాంగ్రెస్ పార్టీ లేదా సంబంధిత అధికారులు ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. అధికారిక ప్రకటన వెలువడిన అనంతరం పీఏసీఎస్ చైర్మన్ ఎంపికపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

- స్నేహస్ఫూర్తితో సమాజ సేవకు మరింత అంకిమవుదాం
- క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్

రామగిరి ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో ఆదివారం ఫ్రెండ్షిప్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టి, శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ స్నేహబంధాల గొప్పతనాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, "స్నేహం అనేది మనుషులను కలిపే గొప్ప బంధం. సేవాభావంతో కూడిన స్నేహం సమాజ అభివృద్ధికి బలమైన పునాది. లయన్స్ క్లబ్ సభ్యులందరూ స్నేహస్ఫూర్తితో ఐక్యంగా ఉంటూ సమాజ సేవలో ముందుండాలి" అని పేర్కొన్నారు. అనంతరం ఫ్యామిలీ అండ్ ఉమెన్ చైర్‌పర్సన్ లయన్ మర్రి శరణ్య భగవద్గీతలో స్నేహానికి సంబంధించిన శ్లోకాలను పఠించి, వాటి భావార్థాన్ని సభ్యులకు వివరించారు. నిజమైన స్నేహం నిస్వార్థ ప్రేమ, పరస్పర గౌరవం, నమ్మకం, ధర్మబద్ధమైన సహకారంపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ప్రతి సభ్యుడు స్నేహబంధాలను మరింత బలోపేతం చేసుకుంటూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం సభ్యులు కేక్ కట్ చేసి ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పరస్పర సహకారం, ఐక్యత, స్నేహభావంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ కాటం సత్యం, కోశాధికారి లయన్ టి.వి. సురేష్ బాబు, పాస్ట్ ప్రెసిడెంట్లు లయన్ మొల్కూరి శ్రీనివాస్, లయన్ మేకల మారుతి యాదవ్, క్లబ్ చైర్‌పర్సన్, మాజీ జడ్పీటీసీ లయన్ గంట వెంకటరమణ రెడ్డి, క్లబ్ సభ్యులు, కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.

నల్మాస్ ప్రభాకర్‌కు సేవా వైభవ రత్న బిరుదు ప్రదానం

సేవా కార్యక్రమాలకు గుర్తింపు

25 సంవత్సరాల కృషికి ఫలితం

మంథని ప్రభాతవార్త :





గత 25 సంవత్సరాల నుండి ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం కృషి చేసిన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నలమాసు ప్రభాకర్ సేవా వైభవ రత్న బిరుదు అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ లోని హరి హర కళా భవన్‌లో అంగరంగా అవార్డు ప్రదానం నిర్వహించారు. అవార్డు తో పాటు ప్రభాకర్ కు నర్వాహకులు స్వర్ణ కంకణం బహుకరించారు. మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన నలమాస ప్రభాకర్ ఆర్యవైశ్య సంఘంరాష్ట్ర నాయకులుగా గుర్తింపు సాధించి మంథని పట్టణంలో ఆర్యవైశ్యుల కోసం అనేక అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో అనేక పదవులను చేపట్టి వైశ్యుల కోసం వారి సంక్షేమం కోసం అనేక ప్రయత్నాలు చేశారు. 2002లో జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కార్యదర్శిగా ఆర్య వైశ్యుల అభివృద్ధి కోసం తన ప్రస్థానం ప్రారంభించిన ప్రభాకర్ 2010 వరకు పనిచేసి 2010 నుండి 12 వరకు ఆర్యవైశ్య రాష్ట్ర యువజన సంఘం రాజకీయ కమిటీ ఉపాధ్యక్షుడిగా తరువాత మెంబర్షిప్ కమిటీ లో కీలక బాధ్యతలు నిర్వహించి గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు ఆర్యవైశ్యుల ఐక్యత కోసం కృషి చేశారు. అనంతరం రాష్ట్ర మహాసభ కార్యవర్గ సభ్యులుగా వివిధ విభాగాలకు బాధ్యులుగా పదవులను నిర్వహించారు. అదేవిధంగా రెండు పర్యాయాలు ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ లో సైతం బాధ్యతలు నిర్వహించారు. ఈ క్రమంలోనే 2024 లో ఆర్యవైశ్య సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం ఆర్థికంగా వెనుకబడిన వారి కోసం ఈ బి సి రిజర్వేషన్, వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రభాకర్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఆనాటి మంత్రి శ్రీధర్ బాబు సూచనల మేరకు ఉమ్మడి జిల్లాలోని ఆర్యవైశ్యులందరినీ రాజ్యసభ సభ్యుడు గిరీష్ సంఘీ సమక్షంలో ఆ నాటి ఆర్థిక మంత్రి రోశయ్య ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరే విధంగా ప్రభాకర్ కృషి చేశారు. పార్టీలకు అతీతంగా ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం అదే విదంగా . గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్ బాబు గెలుపు కోసం వైశ్యులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చారు.

పోలీస్ కోచింగ్ ప్రవేశ పరీక్ష విజయవంతం

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలో ఉచిత కోచింగ్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలోని మహర్షి విద్యాలయం, శ్రీ చైతన్య టెక్నో స్కూల్, శ్రీ చైతన్య హై స్కూల్, అలాగే తొర్రూరు పట్టణంలోని సమత డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1,058 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరై ఉత్సాహంగా పరీక్ష రాశారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టడంతో పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా ముగిసింది. అభ్యర్థులకు అవసరమైన సూచనలు అందించడంతో పాటు, రవాణా సౌకర్యం అవసరమైన వారికి సంబంధిత పోలీస్ స్టేషన్ల ద్వారా వాహన సౌకర్యం కల్పించారు. పరీక్ష నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి పరీక్షను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ, జిల్లా పోలీస్ శాఖ నిరుద్యోగ యువతకు ఉచితంగ కోచింగ్ అందించడం ద్వారా పోలీస్ ఉద్యోగాల సాధనకు తోడ్పడటం ఆనందంగా ఉందన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో శిక్షణ పొంది పోలీస్ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.

ప్రజా పంపిణీ వ్యవస్థను మెరుగుపరచాలి

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:



కేరళ తరహాలో 16 రకాల నిత్యావసర సరుకులు రేషన్ కార్డు ద్వారా అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండీ యాకూబ్ అధ్యక్షతన పెరమాండ్ల జగన్నాథం భవన్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో 24 కోట్ల రేషన్ కార్డులు ఉన్నాయని అంత్యోదయ కార్డులు రెండు కోట్ల 25 లక్షలు మొత్తం లబ్ధిదారులు 80 కోట్ల మంది తెలంగాణలో కోటి కార్డులు మూడు కోట్ల 25 వేల మంది లబ్ధిదారులు ఉన్నారని తెలంగాణ ప్రభుత్వం బియ్యం తప్ప ఏ నిత్యవసర వస్తువులు అందించడం లేదన్నారు. విబిజిరాంజీ ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు పది తేదీన తలపెట్టిన జైలు బరో కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు సాదుల శ్రీనివాస్, అల్వాల వీరయ్య, వంగూరు వెంకటేశ్వర్లు, మండ రాజన్న, కుంట ఉపేందర్, బాణాల రాజన్న, గొడిశాల వెంకన్న, నక్క సైదులు, దుర్గయ్య, హేమ నాయక్, కృష్ణ, వెంకన్న, ఆనంద్ రావు, రామకృష్ణ, శ్రీనివాస్, రామేశ్వరం, మంజుల, గణేష్, వీరేంకులు తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త



పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని మంత్రికి వినతి పత్రం అందజేసిన సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం ఆదివారం పేట గ్రామ అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని కోరుతూ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు గ్రామ సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ ఆదివారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ముఖ్యంగా సిసి రోడ్లు, డ్రైనేజీ, తదితర మౌలిక వసతులు కల్పన కోసం నిధులు కేటాయించాలని, హనుమాన్ టెంపుల్ నుండి రైతు వేదిక మీదుగా ఆర్ ఎన్ బి రోడ్ వరకు సిసి రోడ్డు మంజూరు చేయాలని ఎస్సీ కమ్యూనిటీ హాల్, మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణం, యాదవ సంఘం భవన నిర్మాణానికి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి పూర్తిచేయాలని, ముఖ్యంగా గ్రామంలోని రైతులకు విద్యుత్ మీటర్లు, ఇంటికి విద్యుత్ మీటర్లు సింగరేణి ఎఫెక్టెడ్ శివారు పరిధి అని అనుమతి ఇవ్వడం లేదని కావున, విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని, అలాగే అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని తదితర పలు గ్రామ అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని ఈ వినతి పత్రం లో కోరారు. ఆయన వెంట సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎలువాక కొమురయ్య, కొంకటి మల్లారెడ్డి, గోపాల్ రావు, ఎలువాక సన్నీ, తదితరులున్నారు.

ఇనుములను పరామర్శించిన గ్రంథాలయం చైర్మన్

మంథని ప్రభాతవార్త:



మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ ను ఆదివారం జిల్లా గ్రంథాలయం చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ పరామర్శించారు. ఇటీవల అనారోగ్యం తో సతీష్ తల్లి గౌరమ్మ మృతి చెందగా ఆయన పరామర్శించారు. ఈ సుందర్భంగా గౌరమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి స్టాండింగ్ కౌన్సిల్ హైకోర్టు న్యాయవాది సి. రమణ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

హామాలి సంఘం అధ్యక్షుడిగా ఓదెలు

మంథని ప్రభాతవార్త:



మంథని హామాలి సంఘం అధ్యక్షుడిగా నర్ర ఓదెలు, ప్రధాన కార్యదర్శిగా కటుకు అనిల్ విజయం సాధించారు. ఆదివారం మంథని పట్టణం హామాలి సంఘం కార్యాలయంలో కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా కాసేట్టి సురేష్ వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి నర్ర ఓదెలు, రంగు కొమురయ్య పోటీ పడగా అధ్యక్షుడిగా నర్ర ఓదెలు, , ప్రధాన కార్యదర్శి స్థానానికి కటుకు అనిల్, రంగు శంకర్ పోటీ పడగా ప్రధాన కార్యదర్శిగా కటుకు అనిల్ విజయం సాధించారు. కార్యవర్గ సభ్యులుగా బిరుదు శంకర్, మేకు రవి, మర్రిపల్లి సది, రాపాక సమ్మయ్య, కారి కుమార్, చిట్టవేన కుమార్, గడి కళ్యాణ్, బుక్క పుల్లయ్య లు ఏకగ్రీవంగా గెలుపొందారు. గెలిచిన అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి పాటుపడతామని తెలిపారు.

మార్బుల్ అండ్ టైల్స్ వర్కర్స్ యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక

-కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తాం

-నూతన కమిటీ

గొల్లపల్లి, ఆగస్టు 2 (ప్రభాతవార్త):

గొల్లపల్లి మండలంలోని మార్బుల్ అండ్ టైల్స్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నూతనంగా మార్బుల్ అండ్ టైల్స్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేయాలని సభ్యులు ఆదివారం మండల కేంద్రంలో సమావేశమై సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. ఈ మేరకు నిర్వహించిన సమావేశంలో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్యాష లక్ష్మీనారాయణ అధ్యక్షుడిగా, బీమ శ్రీనివాస్ ఉపాధ్యక్షుడిగా, ఎనగందుల భూమయ్య కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన



కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని, యూనియన్‌ను మరింత బలోపేతం చేసి కార్మికుల సంక్షేమానికి నిరంతరం సేవలందిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో యూనియన్ సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

లారీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బొమ్మెల శంకర్‌కు ఘన సన్మానం

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :



స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల మండల లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణానికి చెందిన లారీ అసోసియేషన్ జగిత్యాల జిల్లా కార్యదర్శి బొమ్మెల శంకర్ కు ఆదివారం ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు బొమ్మెల శంకర్‌కు శాలువా కప్పి సత్కరించి, సంఘం అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. లారీ యజమానులు, డ్రైవర్లు, కార్మికుల సమస్యల పరిష్కారంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. బొమ్మెల శంకర్ మాట్లాడుతూ, తనపై చూపిన అభిమానానికి అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుల సంక్షేమం, సంఘ బలోపేతం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల లారీ అసోసియేషన్ నాయకులు, ఎండి అన్వర్, నరేందర్, శ్రీను, వాజిద్, సభ్యులు, లారీ యజమానులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ బంధమే స్నేహ బంధం

-రోటరీక్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవారత్త:



నిస్వార్థ బంధమే స్నేహ బంధమని మహబూబాబాద్ రోటరీక్లబ్ అధ్యక్షులు దూదికట్ల సత్యం అన్నారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నెహ్రూ సెంటర్లో ప్రజలకు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టి మిఠాయిలు పంచి ఉత్సవాన్ని నిర్వహించారు. ప్రధానకార్యదర్శి శంతన్ రామరాజు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి చార్టర్ ప్రెసిడెంట్ మాలె నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా రోటరిక్లబ్ అధ్యక్షులు దూదికట్ల సత్యం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవం జరుపుకుంటారన్నారు. స్నేహం అనేది మనిషి జీవితంలో అత్యంత విలువైన బంధాలలో ఒకటన్నారు. సుఖదుఃఖాల్లో అండగా నిలిచే నిజమైన స్నేహితుడు జీవితానికి గొప్ప బలమన్నాడు. కులం, మతం, ప్రాంతం అనే తేడాలు లేకుండా మనుషులను కలిపే శక్తి స్నేహానికి ఉందని పేర్కొన్నారు. పరస్పర విశ్వాసం, ప్రేమ, గౌరవం, సహకారం స్నేహానికి పునాదులని అన్నాడు యువతలో సేవాభావం, సామాజిక బాధ్యత పెంపొందించడంలో స్నేహం కీలక పాత్ర పోషిస్తుందని సూచించారు. సమాజంలో ఐక్యత, సామరస్యానికి స్నేహబంధాలు దోహదపడతాయని అన్నాడు. ఇందుకనుగుణంగానే రోటరీ ఇంటర్నేషనల్ మానవాళి ఐక్యతకు స్నేహానికి కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు పాత స్నేహాలను గుర్తు చేసుకుంటూ కొత్త స్నేహాలకు కూడా స్వాగతం పలకాలని కోరారు. అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ద్వారా స్నేహం యొక్క గొప్పతనాన్ని చాటాలని స్నేహితుల మధ్య పరస్పర అవగాహన, నమ్మకం ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ముల్లంగి మోహన్ రెడ్డి, సీనియర్ రొటేరియన్లు తోర్నాల నగేష్‌కుమార్, బోనగిరి గిరిధర్ గుప్తా, కొడారి నాగేందర్, బొల్లం శ్రీనివాస్, గూడూరు నాగేశ్వరావు, కళ్లెం వెంకట్ రెడ్డి, సాధు మహిపాల్ రెడ్డి, బోయినపల్లి సతీష్ రావు, ఇమ్మడి కృష్ణమూర్తి, కట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

భూక్య యశ్వంత్‌కు ప్రతిష్టాత్మక పురస్కారం

మరిపెడ,ఆగస్టు2,ప్రభాతవార్త:

మరిపెడకు చెందిన యువ సాహసికుడు భూక్య యశ్వంత్ మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. హైదరాబాద్‌లోని నోవోటెల్ హెచ్‌ఐసీసీలో ఘనంగా నిర్వహించిన ఈటీ ఎక్సలెన్స్ తెలంగాణ-2026 అవార్డుల ప్రదానోత్సవంలో ఆయనకు యంగ్ అడ్వెంచర్ ఐకాన్ అవార్డు ప్రదానం చేశారు. ప్రముఖ సినీ నటుడు సోనుసుద్ చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకోవడం విశేషం. అవార్డు స్వీకరించిన అనంతరం భూక్య యశ్వంత్ ఆనందం వ్యక్తం చేశారు. తన కృషిని గుర్తించి ఈ గౌరవాన్ని అందించిన నిర్వాహకులకు, అవార్డును అందజేసిన సోనుసుద్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సోనుసూద్ వంటి వ్యక్తి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం తనకు మరింత స్ఫూర్తినిచ్చిందని, భవిష్యత్తులో ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు మరింత అంకితభావంతో శ్రమిస్తానని పేర్కొన్నారు. ఈ పురస్కారం తన వ్యక్తిగత విజయమే కాకుండా, తన ప్రయాణంలో ప్రతి అడుగులో అండగా నిలిచిన కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తనను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ చెందుతుందని యశ్వంత్ తెలిపారు. వారి సహకారం లేకుండా ఈ స్థాయికి చేరుకోవడం సాధ్యమయ్యేది కాదన్నారు. భవిష్యత్తులో మరిన్ని సాహస విజయాలు సాధించి తెలంగాణకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావడమే తన లక్ష్యమని భూక్య యశ్వంత్ వెల్లడించారు. ఆయనకు ఈ అవార్డు లభించడంతో మరిపెడ ప్రాంత ప్రజలు, స్నేహితులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

రామాలయంలో గోరింటాకు వేడుకల్లో మహిళల సందడి

బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు 2:

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ కోదండరామాలయంలో ఆలయ మహిళా భక్తుల ఆధ్వర్యంలో ఆదివారం గోరింటాకు వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని గోరింటాకును సేకరించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులకు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. పూజల అనంతరం ఆడపడుచులు ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుని ఆషాఢ మాస విశిష్టతను చాటుతూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు, యువతులు సైతం ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం సందడిగా సాగింది. గోరింటాకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రకృతి సిద్ధమైన గోరింటాకు చేతులకు చల్లదనాన్ని అందించడంతో పాటు ఆరోగ్యానికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.



ప్రమాద బీమా చెక్కు అందజేత

గొల్లపల్లి, ఆగస్టు 2 (ప్రభాతవార్త):



ప్రమాదవశాత్తు మృతి చెందిన ఖాతాదారుడి కుటుంబానికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద మంజూరైన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును తహసీల్దార్ ఎండీ మజీద్ చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యుల కు అందజేశారు. మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన రెడపాక లచ్చవ్వ గాయత్రి బ్యాంకులో సేవింగ్స్ ఖాతా కలిగి ఉన్నారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో ఆవిడ మృతి చెందగా, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రూ.2 లక్షల బీమా సాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా గాయత్రి బ్యాంక్ మేనేజర్ నేరెళ్ల మునీందర్ మాట్లాడుతూ, ఖాతాదారుల శ్రేయస్సే లక్ష్యంగా బ్యాంకు సేవలను అందిస్తున్నామని 24 గంటల ఏటీఎం సేవలతో పాటు వ్యవసాయ రుణాలు, బంగారు నగల తాకట్టు రుణాలు, గృహ రుణాలను తక్కువ వడ్డీ రేట్లతో అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన ఖాతాదారుడు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వంటి సామాజిక భద్రత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఆఫీసర్ బిల్లకూరు విజయ్ కుమార్, ముండ్ల చంద్రశేఖర్, క్లర్క్ చెవినేని మహేష్‌తో పాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

గొల్లపల్లి, ఆగస్టు 2 (ప్రభాతవార్త):



ఆషాఢ మాసం పురస్కరించుకొని గాయత్రి మాత పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామదేవత పోచమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. గాయత్రి మాత సంఘ భవనం నుంచి డప్పు చప్పుళ్ల నడుమ మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకుని శోభాయాత్రగా పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. అనంతరం యాటను బలిచ్చి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పోలుకల గణేష్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంపై ప్రజలు ఆందోళన చెందినప్పటికీ పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండాయని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, మహిళలు, యువజన సభ్యులు పాల్గొన్నారు.

సోమయ్యకు ఘన నివాళి

మరిపెడ,ఆగస్టు2,ప్రభాతవార్త:

మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన పగిళ్ల సోమయ్య ఇటీవల కన్నుమూయగా ఆదివారం దోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్.రెడ్యా నాయక్ సోమయ్య చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సోమయ్య సేవలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, తాళ్ల జయపాల్ రెడ్డి, దూడపాక బుచ్చయ్య, పిట్టల ధనుంజయ, తదితరులు పాల్గొని పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

వైన్స్‌లు సరే... పర్మిట్ రూములు ఎక్కడ ?

❖పర్మిట్ రూముల ఏర్పాటులో వైన్స్ యజమానుల నిర్లక్ష్యం
❖అటువైపు చూడని సంబంధిత అధికారులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం తెలంగాణలో కొత్త మద్యం



దుకాణాల (వైన్స్) లైసెన్సుల కోసం టెండర్లు నిర్వహించి, డ్రా ద్వారా అర్హులకు కేటాయింపులు చేసింది. అయితే ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం వైన్స్ దుకాణాలకు అనుబంధంగా పర్మిట్ రూములు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ, పలుచోట్ల అవి అందుబాటులో లేకపోవడం మద్యం కొనుగోలు చేసే వారిలో అసంతృప్తికి కారణమవుతోంది. లక్షల రూపాయలు వెచ్చించి వైన్స్ దుకాణాల లైసెన్సులు పొందిన యజమానులు పర్మిట్ రూముల ఏర్పాటులో ఎందుకు నిరక్ష్యం వహిస్తున్నారనే ప్రశ్న స్థానికంగా వినిపిస్తోంది. సంబంధిత అధికారులు కూడా ఈ అంశంపై సమర్థవంతంగా పర్యవేక్షణ చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పర్మిట్ రూములు లేకపోవడంతో మద్యం కొనుగోలు చేసిన వారు ఎక్కడ సేవించాలో తెలియక ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. దీంతో కొందరు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించాల్సి వస్తోందని, పోలీసులు బహిరంగ మద్యం సేవించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో కేసులు నమోదు చేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ, వేములకుర్తి, ఇబ్రహీంపట్నం గ్రామాల్లో ఉన్న వైన్స్ దుకాణాలకు అనుబంధంగా ప్రభుత్వం నిబంధనల మేరకు పర్మిట్ రూములు ఏర్పాటు చేయాలని స్థానికులు, మద్యం కొనుగోలు దారులు కోరుతున్నారు. పర్మిట్ రూములు ఎందుకు ఏర్పాటు కావడం లేదు? ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైన్స్ దుకాణానికి అనుబంధంగా పర్మిట్ రూమ్ ఉండాలి. అయితే అందుకు ప్రత్యేక గది అద్దె, తాగునీటి సౌకర్యం, గ్లాసులు, పరిశుభ్రత నిర్వహణ తదితర ఖర్చులు భరించాల్సి రావడంతోనే కొందరు యజమానులు పర్మిట్ రూములు ఏర్పాటు చేయడానికి వెనుకంజ వేస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. డ్రంక్ అండ్ డ్రైవ్‌తో ఇబ్బందులు పర్మిట్ రూములు లేకపోవడంతో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో కేసులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిబంధనల అమలుపై దృష్టి సారించి, అవసరమైన చోట్ల పర్మిట్ రూములు ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

లక్షల కోట్లతో నిర్మించిన కాలేశ్వరంతో రైతాంగానికి ఏమాత్రం లాభం లేదు

◗గడిచిన రెండున్నర ఏళ్లలో కాలేశ్వరంతో సంబంధం లేకుండా నీళ్లు ఇచ్చాం
◗కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు...
◗స్థానిక జల వనరుల ఆధారంగానే సాగునీరు ఇచ్చాం
◗కాలేశ్వరం లేకుంటే తెలంగాణ లేదన్న బిఆర్ఎస్ నాయకత్వం
◗ఇప్పటికైనా తప్పు ఒప్పుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
◗అసెంబ్లీ దళిత కమిటీ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



లక్షల కోట్ల వ్యయంతో నిర్మించామని చెప్పుకున్న కాలేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ రైతాంగానికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని, కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల వల్లే రైతాంగానికి నీరు అందించామని అసెంబ్లీ దళిత కమిటీ చైర్మన్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ బి ఆర్ ఎస్ తాము కట్టామని చెప్పుకుంటున్న కాలేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ రైతన్ననికి నయా పైసా ఉపయోగం లేదని, కోట్లాది రూపాయలను ప్రాజెక్టు పేరుతో కెసిఆర్ కుటుంబం కొల్లగొట్టిందని అన్నారు. గడిచిన రెండు నుంచి మూడు సంవత్సరాల వ్యవధిలో కాలేశ్వరం నుంచి సాగునీటి వినియోగం లేకుండానే కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎల్లంపల్లి, శ్రీరామ్ సాగర్ వంటి ప్రాజెక్టుల తోపాటు స్థానిక జల వనరుల ఆధారంగానే తెలంగాణ రైతాంగానికి పుష్కలంగా సాగునీరు అందించామని పేర్కొన్నారు. లక్ష కోట్లతో బి ఆర్ ఎస్ నిర్మించినటువంటి కాలేశ్వరం ధన ప్రవాహం కేవలం మీ జేబులు నింపుకోవడానికి ఉపయోగపడింది తప్ప తెలంగాణ రైతాంగానికి కానీ, ప్రజలకు కానీ ఏమాత్రం ఉపయోగపడలేదని పైగా ఒక గుంట తడిపింది కూడా లేదని సత్యం అన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎల్లంపల్లి, శ్రీరామ్ సాగర్, వరద కాలువ లాంటి ఎన్నో ప్రాజెక్టుల ద్వారా తెలంగాణ అంతా పంటలు పండి సుభిక్షంగా ఉంటుందన్నారు. కాలేశ్వరం నుంచి ఒక్క చుక్క నీరు తీసుకోకుండా తెలంగాణ వ్యాప్తంగా వరి పంటను పండించి దేశంలోనే అత్యధిక దిగుబడి సాధించిన రాష్ట్రంగా రికార్డు సృష్టించామన్నారు. ఇప్పటికైనా కెసిఆర్ కుటుంబం చేసినటువంటి అవినీతిని ఒప్పుకొని ముక్కు నేలకు రాసుకొని, మేము తప్పే చేసినం తెలంగాణను దోచుకు తిన్నాం అని తెలంగాణ ప్రజలకు, రైతాంగానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మేడిపల్లి సత్యం డిమాండ్ చేశారు.

కళ్యాణలక్ష్మి లబ్ధిదారులందరికి.. తులం బంగారం ఇవ్వాలి..

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలన్నింటిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బేషరతుగా అమలు చేయాలని అందులో ముఖ్యంగా పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి పథకం కింద ప్రతి ఒక్క లబ్ధిదారునికి తులం బంగారం అందించి తీరాలని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి ఆదివారం డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రజానికాన్ని అందులో ముఖ్యంగా రైతాంగాన్ని నిరుద్యోగ యువతి, యువకులను విద్యనభ్యసిస్తున్న విద్యార్థిలోకాన్ని ఎవరికి న్యాయం చేయకుండా తులం బంగారం రైతు భరోసా, రైతు భీమా, ఎరువులు, ఉద్యోగాలు, ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకుండా అడుగడుగున మోసం చేస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వంపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద 1,116,000/- ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం, ఆడపడుచులు కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారని,



ముఖ్యమంత్రి అడబిడ్డల ఉసురు పోసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేసారు. కళ్యాణలక్ష్మి ప్రపోజల్ దరఖాస్తులపై ఆదివారం సంతకాలు చేస్తూ ఇకపై ఇచ్చే ప్రతి కళ్యాణలక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం అందించాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు. దీనితో పాటు హుజురాబాద్ నియోజకవర్గంలో మండల కేంద్రాలలో, గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు. 2023 డిసెంబర్ నుండి హుజురాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమతో చిన్నచూపు చూస్తుందని తనపైన కోపం ఉన్న నియోజకవర్గ ప్రజలకోసం నిధులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. రాజకీయ పరంగా ఎక్కడ తప్పిదం జరుగుతే అక్కడ ప్రశ్నిస్తానని ఆయన తెగేసి చెప్పారు.

పూర్తి స్థాయికి అడుగు దూరంలోనే..

ఎల్లంపల్లి జలాశయం నిండుకుండలా..

◆19.92 టీఎంసీలకు చేరిన నిల్వ
◆కొనసాగుతున్న వరద ప్రవాహం
◆గేట్లు ఎత్తకుండానే దిగువకు నీటి విడుదల

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు దాదాపు పూర్తిస్థాయి నీటి నిల్వకు చేరుకుంది. ఆదివారం సాయంత్రం 6 గంటల నాటికి జలాశయంలో 147.91 మీటర్ల నీటిమట్టం నమోదైంది. పూర్తి నీటిమట్టం 148 మీటర్లు కాగా, ప్రస్తుతం 20.1754 టీఎంసీల సామర్థ్యానికి గాను 19.9253 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయంలోకి మొత్తం 8,325 క్యూసెక్కుల నీరు చేరుతోంది. ఇందులో కడెం ప్రాజెక్టు నుంచి 4,166 క్యూసెక్కులు, స్థానిక క్యాచ్‌మెంట్ ప్రాంతం నుంచి 4,159 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. ఎస్ఆర్ఎస్పీ నుంచి ఎలాంటి నీటి ప్రవాహం నమోదు కాలేదు. ప్రాజెక్టు భద్రత దృష్ట్యా మొత్తం 16,048 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇందులో నంది పంప్‌హౌస్ ద్వారా 15,750 క్యూసెక్కులు, హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 298 క్యూసెక్కులు విడుదల అవుతున్నాయి. గూడెం, వేమనూర్ పంప్‌హౌస్‌లు, ఎన్‌టీపీసీ, రామగుండం ఎత్తిపోతల పథకానికి ప్రస్తుతం నీటి సరఫరా లేదు. జలాశయంలో నీటి మట్టం పెరుగుతున్నప్పటికీ పరిస్థితి అదుపులో ఉండటంతో 62 గేట్లలో ఒక్క గేటు కూడా ఎత్తలేదు. పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షి స్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నారు.

గణపతి ఆలయంలో అభిషేకం

■దేవాలయంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ పూజలు

ధర్మపురి, ప్రభాతవార్త





సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన గణపతి దేవాలయంలో ఆదివారం అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు గణపతి ఉపనిషత్తులతో అభిషేకం నిర్వహించిన అనంతరం హారతి,మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గణపతి ఆలయంతో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్లను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.